

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

ఆదివారం

01 జూన్ 2025 పేజీలు : 08


నేటి నుండి రేషన్ డీలర్ల ద్వారా
# సరుకుల పంపిణీ



- వృద్ధులకు, దివ్యాంగులకు ఇంటి వద్దకే రేషన్
- పూర్తి పారదర్శకంగా సరుకులను అందిస్తాం
- గత ప్రభుత్వ తప్పిదాలను సరిదిద్దుతున్నా
- కొత్త రేషన్‌కార్డు కొరకు 41670 దరఖాస్తులు

రాష్ట్ర పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామి రెడ్డి

నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :

ప్రజా పంపిణీ వ్యవస్థలో కీలకమైన నిత్యావసర వస్తువుల పంపిణీలో కూటమి ప్రభుత్వం ఒక అడుగు ముందుకేసి మార్పులకు శ్రీకారం చుట్టిందని, సరుకులు అందించే క్రమంలో గత ప్రభుత్వ తప్పిదాలను సరిదిద్దుతూ.. ఎండీయూ వాహనాల ద్వారా పంపిణీ రద్దు చేసి రేషన్ డీలర్ల ద్వారా పంపిణీ చేసేందుకు ఏర్పాటు చేశామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి పేర్కొన్నారు. శనివారం నెల్లూరు నగరంలోని హరినాథ్‌పురంలో గల వేమిరెడ్డి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. జూన్ 1 నుండి 15వ తేదీ వరకు సరుకుల పంపిణీ ఆయా రేషన్ డీలర్ల ద్వారా

-మిగతా 2లో

దూదేకుల విద్యార్థులకు
## ప్రతిభా పురస్కారాల పంపిణీ



నూరుబాషా కమ్యూనిటీ హాలును రాష్ట్రంలోనే మోడల్ కమ్యూనిటీ హాల్‌గా నిర్మిస్తామని రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు పేర్కొన్నారు. స్థానిక టౌన్ హాలులో జరిగిన నూరుబాషా విద్యార్థిని విద్యార్థుల ప్రతిభా పురస్కారాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీద మస్తాన్‌రావు హాజరై విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేశారు.

4లో

- లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేసిన రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ
- ఒకరోజు ముందుగానే పెన్షన్లు అందజేత
- 12న తల్లికి వందనం అమలు
- రైతులకు 20 వేల నగదు
- ఆగస్టులో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలు
- వీఆర్ హైస్కూల్లో నిరుపేద విద్యార్థులకు హై టెక్నాలజీ ఎడ్యుకేషన్
- పీ4 విధానం ద్వారా అభివృద్ధికి శ్రీకారం

అవ్వాతాతల కళ్లల్లో ఆనందం చూడటమే
# ప్రభుత్వ లక్ష్యం



గత ప్రభుత్వంపై తనదైన శైలిలో ఆగ్రహం వ్యక్తం చేసిన మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ

నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :

అవ్వాతాతలు, వితంతువులు, దివ్యాంగుల కళ్ళల్లో ఆనందం చూడడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ప్రతినెల 1వ తేదీనే పెన్షన్లను క్రమం తప్పకుండా పంపిణీ చేస్తుందని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలియజేశారు. నెల్లూరు 3వ డివిజన్ జాఫర్ సాహెబ్ కాలువ గట్టుపై మంత్రి నారాయణ చేతుల మీదుగా పండగ వాతావరణంలో పెన్షన్‌ల పంపిణీ చేపట్టారు. 1వ తేదీ ఆదివారం రావడంతో ఒకరోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ చేయడం కూటమి ప్రభుత్వ పని తీరుకు

-2లో



మాజీ మంత్రి కాకాణిపై అబద్ధపు వాంగ్మూలంతో పెట్టిన నిలవదని వైఎస్ఆర్‌సీపీ పీఏసీ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.

రాష్ట్రంలో
# రెడ్‌బుక్ రాజ్యాంగం

- కాకాణి కుటుంబానికి అండగా ఉంటాం
- అబద్ధపు వాంగ్మూలంతో పెట్టిన కేసు నిలవదు
- సెంట్రల్ జైల్లో కాకాణిని పరామర్శించిన సజ్జల



నెల్లూరు, మేజర్‌న్యూస్ :

కాకాణి గోవర్ధన్ రెడ్డిని శనివారం నెల్లూరు సెంట్రల్ జైల్లో సజ్జల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. కాకాణి కుటుంబానికి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అండగా ఉంటామన్నారు. అబద్ధపు వాంగ్మూలాన్ని నమోదు చేసి కూటమి ప్రభుత్వం కాకాణి గోవర్ధన్ రెడ్డిపై పెట్టిన అక్రమ కేసు నిలవదన్నారు. చంద్రబాబు నాయుడు ఈ రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ.. ప్రతిపక్ష నేతలపై ఇష్టారాజ్యంగా కేసులు నమోదు చేస్తున్నారని ఆరోపించారు. చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను భ్రష్టుపట్టించారన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిపై పెట్టిన అక్రమ కేసు అందుకు నిదర్శనమేనన్నారు. ఆధారాలు లేకుండా ఎవరో ఒకరి చేత అబద్ధపు వాంగ్మూలం నమోదు చేసి కూటమి ప్రభుత్వం తప్పుడు కేసులు బనాయిస్తుందన్నారు. ఎల్లో మీడియాలో పదేపదే

-మిగతా 2లో

జమ్మవరం సచివాలయంపై
# ఏసీబీ దాడులు




- రైతు నుంచి రూ.15 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ వీఆర్వో
- అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు

# జమ్మవరం సచివాలయంపై ఏసీబీ దాడులు

**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** తన భూమికి చెందిన పట్టాదారు పాస్‌పుస్తకం మ్యుటేషన్ చేసేందుకు జమ్మవరం వీఆర్వో గంగాధర్ రూ.15 వేలు లంచం తీసుకుంటూ.. శనివారం అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టుబడ్డాడు. గ్రామ సచివాలయంకు కూతవేటు దూరంలో ఉన్న ఓ వేపచెట్టు కింద వీఆర్వో రైతు నుంచి నగదును తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించి లంచం తీసుకున్న వీఆర్వోను అదుపులోకి తీసుకున్నారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను ఏసీబీ డీఎస్పీ శిరీష వెల్లడించారు. ఏఎస్ పేట మండలం జమ్మవరం గ్రామ సచివాలయంలో వీఆర్వోగా గంగాధర్ విధులు నిర్వహిస్తున్నాడు. సచివాలయం పరిధిలోని కాకర్లపాడు గ్రామానికి చెందిన త్రోవగుంట పద్మమ్మకు ఎకరా 78 సెంట్లు భూమి ఉంది.



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ శిరీష

ఆమె ఇటీవల భూమిని తమ పేర్లపై పట్టాదారు పాసుపుస్తకం కోసం మ్యుటేషన్ చేయించుకునేందుకు రెవెన్యూ అధికారులకు దరఖాస్తు చేశారు. తమ గ్రామ వీఆర్ఓ గంగాధర్ వద్దకు మ్యుటేషన్ దరఖాస్తు వచ్చింది. భూమిని తమ పేర్లు మీద మ్యుటేషన్ చేయాలంటే రూ.15 వేలు ఇవ్వాలని వీఆర్వో డిమాండ్ చేసినట్లు తెలిపారు. దీంతో ఆమె, తన మరిది కుమారుడైన త్రోవగుంట అశోక్‌ని తీసుకొని వెళ్లి అవినీతి నిరోధక శాఖ అధికారులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఏసీబీ అధికారులు చెప్పిన విధంగా త్రోవగుంట అశోక్ శనివారం ఉదయం 10 గంటల సమయంలో రూ.15 వేలు నగదుతో జమ్మవరం గ్రామ సచివాలయనికి వెళ్లారు. అక్కడే సచివాలయం కూతవేటు దూరంలో వేపచెట్టు వద్ద ఉన్న వీఆర్‌వో గంగాధర్‌కు డబ్బులు ఇచ్చారు. ఆయన వెంటనే నగదును  తీసుకొని జేబులో పెట్టుకుంటుండగా అప్పటికే సమీపంలో మాటు వేసిన ఏసీబీ అధికారులు వచ్చి వీఆర్వోను అదుపులోకి తీసుకుని నగదు స్వాధీనం చేసుకున్నారు. అలాగే తహసిల్దార్ ఆధ్వర్యంలో ఏసీబీ అధికారులు పంచనామా చేశారు. అనంతరం వీఆర్వోను అరెస్ట్ చేసి ఏసీబీ కోర్టుకు తరలించినట్లు తెలిపారు. దాడుల్లో ఏసీబీ డీఎస్పీ శిరీష, ఇద్దరు సిఐలు, ఇద్దరు ఎస్ఐలు, తమ సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి నుంచి రేషన్ డీలర్ల ద్వారా సరుకులు పంపిణీ

*(మొదటి పేజీ తరువాయి)*

పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు అలాగే సాయంత్రం నాలుగు గంటల నుండి 6 గంటల వరకు చౌక దుకాణాల ద్వారానే రేషన్ సరుకులు ఇవ్వాలని నిర్ణయించిందన్నారు. నిత్యవసర సరుకులను చౌక దుకాణాలలో పారదర్శకంగా పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. అందుకు సంబంధించి చౌక దుకాణాల్లో సరుకుల వివరాలను నోటీసు బోర్డ్ ద్వారా ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం అందించేలా చూస్తున్నామన్నారు. 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు, అలాగే అర్హులైన దివ్యాంగులకు ఇంటి వద్దకే సరుకులను అందిస్తున్నామన్నారు. ప్రతి కార్డుదారులకు ఖచ్చితమైన తూకంతో సరుకుల పంపిణీ జరుగుతుందన్నారు. జిల్లావ్యాప్తంగా 38 మండలాల్లో కొత్త రేషన్ కార్డులతో పాటు మార్పులు చేర్పులకు సంబంధించి 41,670 మంది దరఖాస్తు చేసుకున్నారని, 21 రోజుల్లోగా ఆయా సమస్యలను పరిష్కరించి కొత్త రేషన్ కార్డులు అందజేస్తామన్నారు. ఈనెల 7వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని, కార్డు విభజన కొత్త సభ్యుల చేర్పు, చిరునామా మార్పు వంటి ఏడు రకాల సేవలను ప్రభుత్వం అందిస్తుందని వెల్లడించారు. పేద ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తనిఖీలు నిర్వహించి, చౌక దుకాణాల ద్వారా రేషన్ సరుకులను పంపిణీ చేస్తామన్నారు. గత ప్రభుత్వం ఎండీయూ వాహనాలను తీసుకొచ్చి సరుకుల పంపిణీ చేయడంలో అవకతవకలకు పాల్పడిందని, పేద ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కున్నారని, ఒకటో తేదీ నుండి 15వ తేదీ లోపల ఏ రోజైనా కార్డుదారులు చౌక దుకాణాల్లో సరుకులు పొందవచ్చని పట్టాభి వెల్లడించారు. చౌక దుకాణాల్లో ఎటువంటి అవకతవకలు జరిగినా.. అక్కడికక్కడే డీలర్ లైసెన్సును రద్దు చేస్తామని పట్టాభిరామిరెడ్డి హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా అనేక నూతన సంస్కరణలు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెర వేరుస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ముఖ్యంగా పేదలకు పింఛన్లను రూ.4 వేలకు పెంచడం, మహిళలకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, అన్నా క్యాంటీన్లను తిరిగి పునరుద్ధరించడం, చెత్త పన్ను రద్దు, గంజాయి అమ్మకాలకు అడ్డుకట్ట వేయడమే కాకుండా గంజాయి, ఎర్ర చందనం స్మగ్లింగ్‌లపై ఉక్కుపాదం మోపామన్నారు. రాష్ట్రంలో రోడ్లన్నీ బాగుపడ్డాయన్నారు. రైతుల ధాన్యం కొనుగోలు విషయంలో సీఎంఆర్ ద్వారా వెయ్యి టన్నులు కొనుగోలు చేసి రూ.200 కోట్లు ఆయా రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. త్వరలో తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి విద్యార్థికి రూ.15 వేల చొప్పున అందించనున్నారని, అలాగే ఆగస్టు నెలలో మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభిస్తారన్నారు. పోలవరం ప్రాజెక్టును పరుగులు పెట్టిస్తూ రాష్ట్రం అభివృద్ధి పథంలో నడిచేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.

## రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం



*(మొదటి పేజీ తరువాయి)*

ప్రతిపక్ష పార్టీ నేతలపై అవాస్తవ కథనాలు ప్రసారం చేసి వారిపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ప్రతిపక్ష పార్టీ నేతలపై ఎప్పుడో చేసిన చిన్న చిన్న తప్పులకు రకరకాల సెక్షన్లు నమోదు చేసి కేసులు నమోదు చేయడం చూస్తుంటే.. ఇలా కూడా కేసులు నమోదు చేస్తారా.. అని ప్రజలు అవాక్కవుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం పెడుతున్న తప్పుడు కేసులు మూలంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రోజురోజుకీ బలపడుతుందన్నారు. ఇంత సులువుగా తప్పుడు కేసులు పెట్టొచ్చన్న దుష్ట సంస్కృతిని తెలుగుదేశం పార్టీ తెరపై తీసుకొచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వంలో పోలీసు వ్యవస్థ వ్యవహరిస్తున్న తీరు విమర్శలకు తావిస్తుందన్నారు. ఈమధ్య తెనాలిలో దళిత యువకులను పోలీసులు కింద కూర్చోపెట్టి.. కాళ్లతో మోకాళ్ళను తొక్కి పట్టి కాళ్లపై లాఠీ దెబ్బలు కొట్టిన వైనం సినిమా ఉదంతంలా ఉందన్నారు. ఖాకీ డ్రెస్‌లో గుండాయిజం ఆగడాలు పెచ్చు మీరుతున్నాయన్నారు. ఇలాంటి అరాచకాలాన్ని రెడ్‌బుక్ రాజ్యాంగ ఫలితమేనన్నారు. వీళ్ళు చేస్తున్న అరాచకాలు ప్రజలే రోడ్డు మీదకు వచ్చి నిలదీసే రోజు వస్తుందని, అప్పుడు ఏ వ్యవస్థలు పని చేయవన్న విషయాన్ని తెలుగుదేశం పార్టీ గుర్తుపెట్టుకోవాలన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని మీరు ఎంత అణగదొక్కాలని చూస్తే.. అంత ఉప్పెనలా ఎగువస్తుందన్నారు. కాకాణి గోవర్ధన్ రెడ్డిలాంటి సీనియర్ నాయకులు గొంతు విప్పి ప్రభుత్వ అక్రమాలను ప్రశ్నిస్తున్నారనే నెపంతోనే, ఆయనపై అక్రమ కేసు బనాయించారన్నారు. ఇలా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకులందరిని ఏదో ఒకవిధంగా అరెస్టు చేసి ప్రతిపక్షాన్ని లేకుండా చేయాలనే ఆలోచనతో తెలుగుదేశం పార్టీ ఇలాంటి కుట్రలన్నీ పన్నుతుందన్నారు. ఏడాది పాలనలోనే కూటమి ప్రభుత్వ విధానాలను ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారన్నారు. ఎక్కువ సీట్లు గెలుచుకొని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వానికి.. ఏడాది కాలంలోనే ప్రజలు సాగనంపాలని నిర్ణయించారంటే.. ఈ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలు ఏపాటివో ఇప్పటికే ప్రతి ఒక్కరికి అర్థమైందన్నారు. ఇలాంటి నిరంకుశత్వ విధానాలను అవలంభిస్తే.. రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ తీవ్ర పరిణామాలను ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అవ్వాతాతల కళ్లలో ఆనందం చూడడమే ప్రభుత్వ లక్ష్యం

*(మొదటి పేజీ తరువాయి)*

నిదర్శనమని మంత్రి తెలియజేశారు. తమ డివిజన్‌కి విచ్చేసిన మంత్రికి మంగళహారతులతో పింఛన్‌దారులు, స్థానిక ప్రజలు స్వాగతం పలికారు. ఈ క్రమంలో మంత్రి నారాయణ అందర్నీ ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకెళ్తూ వృద్దులు, వికలాంగులు, వితంతువులకు ఇళ్ళ పెద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేశారు. మంత్రే తమ ఇంటికి వచ్చి పెన్షన్ అందచేయటంతో పెన్షన్‌దారుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. పెన్షన్‌దారుల యోగక్షేమాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఆ ప్రాంతంలోని పిల్లలను వీఆర్ స్కూల్‌లో చేర్పించాలని తల్లిదండ్రులకు మంత్రి సూచించారు. చిన్నపిల్లలను ఎత్తుకొని మంత్రి ఆప్యాయంగా పలకరించారు. స్కూల్‌లో కల్పించే సదుపాయాలపై చిన్నారులకు, వారి తల్లిదండ్రులకు మంత్రి వివరించారు. పండగ వాతావరణంలో లబ్ధిదారులందరికీ పెన్షన్లు పంపిణీ చేస్తూ.. అందరిని పేరుపేరునా పలకరిస్తూ ప్రభుత్వ



లక్ష్యాన్ని తెలియజేస్తూ మంత్రి ముందుకు సాగారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఒకరోజు ముందుగానే పండుగలా పెన్షన్‌ల పంపిణీ సాగుతోందన్నారు. అవ్వ తాతల కళ్ళల్లో ఆనందం చూడడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఎన్నికల ముందు మండుటెండలో వైఎస్సార్సీపీ వృద్ధులను ఇబ్బంది పెట్టిందని, మాపై అభాండాలు వేసేందుకు ప్రయత్నించిందని గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో రాష్ట్రంలో అరాచక పాలన సాగించిందని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వ అవకతవక పాలన వల్ల పరిశ్రమలు వెళ్లిపోయాయన్నారు. దాంతో ఉపాధి అవకాశాలు తగ్గిపోయాయని విచారం వ్యక్తం చేశారు. ఫలితంగా గత ప్రభుత్వ పాలనలో యువత పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే కూటమి ప్రభుత్వం వస్తే 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని ఎన్డీయే మానిఫెస్టోలో ఉంచిన విషయాన్ని గుర్తు చేశారు. ఆ మేరకు లక్ష్యం ఛేదించేందుకు సీఎం చంద్రబాబు నాయుడు, యువనేత లోకేష్ శ్రమిస్తున్నారన్నారు. పరిశ్రమల స్థాపనకు ప్రణాళికతో ముందుకెళ్తున్నామని చెప్పారు. ఎన్నికల్లో పెన్షన్ 4 వేలు చేస్తామని ఇచ్చిన మాటను సీఎం నిలబెట్టుకున్నారని కొనియాడారు. ఆ క్రమంలో 3 వేలు అరియర్స్ కూడా ఇచ్చామని తెలిపారు. కుటుంబ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే సమయానికి ఖజానా ఖాళీ అయినా ఇచ్చిన మాట నిలబెట్టుకొంటున్నామన్నారు. మానిఫెస్టోలో చెప్పినవన్నీ వంద శాతం అమలు చేస్తామని భరోసా ఇచ్చారు. జూన్ 12న తల్లికి వందనం అమలు చేస్తామని, అలాగే రైతులకు 20 వేలు అందిస్తామని మంత్రి తెలియజేశారు. ఆగస్ట్ నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం 68 లక్షల మందికి పెన్షన్‌లు ఇస్తున్నామన్నారు. ఇందుకుగాను 32 వేల కోట్లు ఏడాదికి ఖర్చు అవుతోందని తెలియజేశారు. నెల్లూరు సిటీలో 20,828 మందికి పెన్షన్ అందిస్తున్నామని, ఇందుకోసం 9 కోట్లా 654 వేలు ఖర్చు అవుతోందన్నారు. కార్పొరేషన్ పరిధిలో 45,758 మందికి పెన్షన్‌లకు 19 కోట్ల 98 లక్షల 79 వేలు ఖర్చువుతోందని తెలిపారు. డబ్బులు లేకపోయినా సీఎం పరిపాలనా అనుభవంతో అమలు చేస్తున్నారని కొనియాడారు. నెల్లూరులోని ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్‌కు దీటుగా తయారు చేస్తామన్నారు. వీఆర్సీ హైస్కూల్లో నిరుపేద విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తామని తెలియజేశారు. నెల్లూరు సిటీలో 6 వేల మంది పిల్లలు చదువుకుంటున్నారన్నారు. నాణ్యమైన విద్యతో రాబోయే రోజుల్లో అ సంఖ్యను 10 వేలకు పెంచుతామని తెలియజేశారు. పీ4 ద్వారా పేదల అభ్యున్నతికి కృషి చేస్తున్నామని మంత్రి నారాయణ భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో కమిషనర్ నందన్, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, నగర అధ్యక్షుడు మామిడాల మధు, మాజీ జెడ్పీటిసి విజేతారెడ్డి, 3వ డివిజన్ అధ్యక్షుడు రమణయ్య, యూనిట్ ఇన్చార్జ్ కాకర్ల గోవర్ధన్, శ్రీలక్ష్మీ, క్లస్టర్ ఇంచార్జి శైలమ్మ, విజయమ్మ, బూత్ కన్వీనర్ తులసి, టిడిపి ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన పర్యాటక కేంద్రంగా మారిన..

# ఎస్ఈఐఎల్ ఎనర్జీ 'బటర్‌ఫ్లై గార్డెన్'


## 50 మంది అగ్రికల్చర్ బీఎస్సీ విద్యార్థుల సందర్శన



**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** భారతదేశంలోని అతిపెద్ద స్వతంత్ర విద్యుత్ ఉత్పత్తి సంస్థలలో (ఐపీపీ) ఒకటైన ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ ఇటీవల అభివృద్ధి చేసిన అందమైన సీతాకోకచిలుక తోట విజ్ఞాన పర్యటనలకు ప్రముఖ వేదిక అవుతోంది. పరిశ్రమలు, ప్రకృతి సహజీవనం చేయగలవని నిరూపించేలా అద్భుతంగా తోటపల్లి గూడూరు మండలంలోని ఎస్ఈఐఎల్ కంపెనీలో ఏర్పాటు చేసిన ఈ సీతాకోకచిలుక తోటను శనివారం ప్రకాశం జిల్లా కనిగిరిలోని కదిరి బాబూరావు వ్యవసాయ కళాశాల విద్యార్థుల బృందం వారి అధ్యాపకులతో కలిసి సందర్శించింది. ఫ్లోరికల్చర్, ల్యాండ్‌స్కేపింగ్ కోర్సుల కింద వారి 'స్కిల్ ఎన్‌హాన్స్‌మెంట్ ప్రాక్టికల్ ఎక్స్‌పోజర్'లో భాగంగా సుమారు యాభై మంది అగ్రికల్చర్ బీఎస్సీ ఫస్ట్ ఇయర్ (ఆనర్స్) విద్యార్థులు ఇక్కడి సౌకర్యాలను చూసి ముగ్ధులై ఉద్యానవనాల ప్రాథమిక విషయాల గురించి తెలుసుకున్నారు. కంపెనీ సీఈఓ రాఘవ్ త్రివేది ఆలోచనతో పురుడు పోసుకున్న ఎస్ఈఐఎల్ బటర్‌ఫ్లై గార్డెన్‌లో వివిధ రకాల అందమైన సీతాకోక చిలుకల జాతులు ఉన్నాయి. ఇది నెల్లూరు, చుట్టుపక్కల జిల్లాల్లో ఒక ప్రత్యేకమైన సౌకర్యంగా మారింది. ఈ ప్రత్యేకమైన పర్యావరణ అనుకూల నిర్ణయం పర్యావరణ స్థిరత్వం పట్ల కంపెనీ నిబద్ధతకు నిదర్శనం. దీంతో ప్రకృతిని కాపాడటమే కాకుండా స్థానిక పర్యావరణానికి కూడా మద్దతు లభిస్తుంది. ఈ సందర్భంగా కంపెనీ సీఈఓ రాఘవ్ త్రివేది మాట్లాడుతూ.. 'పరిశ్రమ, ప్రకృతి మధ్య సామరస్య పూర్వక సంబంధాన్ని పెంపొందించడంలో భాగంగానే బటర్‌ఫ్లై గార్డెన్ ఏర్పాటు చేశామని పర్యావరణ స్థిరత్వం పట్ల మా అంకితభావానికి ఇది ఒక ఉదాహరణ అన్నారు. కదిరి బాబు రావు వ్యవసాయ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులతో మా అనుభవం, నైపుణ్యాన్ని పంచుకోవడానికి మేము సంతోషిస్తున్నామని అన్నారు ఇది తదుపరి తరం వ్యవసాయ నిపుణులకు స్ఫూర్తినిస్తుంది' అని అన్నారు. స్థిరత్వం పట్ల ఎస్ఈఐఎల్ ఎనర్జీ నిబద్ధతను కదిరి బాబూరావు వ్యవసాయ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు అభినందించారు. తమ కృతజ్ఞతను వ్యక్తం చేశారు. కంపెనీ ఓ అండ్ ఎం (ఆపరేషన్స్, మెయింటెనెన్స్) హెడ్ సునీల్ కుమార్ గుప్తా విద్యార్థులకు సాదర స్వాగతం పలికారు. బటర్‌ఫ్లై గార్డెన్ యొక్క ప్రత్యేకత, కంపెనీ స్థిరమైన అభివృద్ధి చొరవల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ సిబ్బంది పాల్గొన్నారు.

# సమైక్యత యాత్రలలో బీజేపీకి మతోన్మాదాన్ని అంట కట్టవద్దు

## ఖండించిన బీజేపీ నేత మిడతల రమేష్



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** దేశవ్యాప్తంగా వామపక్షాలు చేస్తున్న సమైక్యత యాత్రలలో బిజెపి ప్రభుత్వానికి మతోన్మాదం అంటగట్టడాన్ని బీజేపీ నేత మిడుతల రమేష్ తీవ్రంగా ఖండించారు. మతం ఆధారంగా దేశ విభజనను సమర్థించిన వాళ్ళే మతోన్మాదం గురించి ప్రచారం చేయడం విడ్డూరంగా ఉందని బీజేపీ నేత మిడతల రమేష్ పేర్కొన్నారు. ఉగ్రవాదం మతోన్మాదం యుథోనుముఖంకు వ్యతిరేకంగా వామపక్ష వాదులు కొందరు సమైక్యత యాత్రలు నిర్వహిస్తున్నారు. కేంద్ర బీజేపీ సర్కార్ వల్లనే మతోన్మాదం ఏర్పడుతుందని వామపక్షవాదులు చేస్తున్న ప్రచారాన్ని బిజెపి నేత మిడతల రమేష్ ఖండించారు. దేశ స్వాతంత్రం కొరకు పోరాటాలు పోరాటాలు చేసామంటారు. మతం ఆధారంగా దేశ విభజనను సమర్థించారు. అది మతోన్మాదం కాద..! ప్రజలకు వివరణ ఇవ్వాలనీ రమేష్ విజ్ఞప్తి చేశారు. బీహార్, ఒరిస్సా, అస్సాం, మయన్మార్‌లను కలుపుకొని బంగ్లాదేశ్ రాజ్యం పేరుతో బంగ్లాదేశ్ మ్యాప్ రూపొందించారు. ఆ మ్యాప్ ను వామ పక్షాలు వ్యతిరేకించకపోవడం ఆంతర్యం ఏమిటి. బెంగాల్ అస్సాం రాష్ట్రాలలో బంగ్లాదేశీయులు లక్షలాదిమంది బెంగాల్, అస్సాం రాష్ట్రాలలో తిష్ట వేసుకుని ఉన్నారు. ఆంధ్రాలో ఉన్న బంగ్లాదేశీయులు నెల్లూరులో బెంగాలీల ముసుగులో సుగులో ఉన్న బంగ్లాదేశ్‌ల గురించి ఎందుకు మాట్లాడరు. పాకిస్తాన్లో 118 పాయింట్లను భారత సైన్యం ధ్వంసం చేసిందని భారత ప్రభుత్వం చెప్పినా. పాకిస్తాన్ ప్రభుత్వం చెప్పినా వామపక్ష వాదులు నమ్మకుండా మోడీ యుద్ధం ఎందుకు ఆపేసాడు చెప్పాలనీ ప్రచారాలు చేస్తున్నారు. పాకిస్తాన్ సైన్యం భారత పౌరులను కాల్చి చంపినట్లు భారత సైన్యం పాక్ పౌరులను చంపలేదని యుద్ధం ఆపేసారని బాధపడుతున్నారు. ఇస్లామిక్ ఉగ్రవాదాన్ని అంతం చేస్తామని మోడీ చెప్పి పాక్ ఉగ్ర శిబిరాలుపై దాడులు చేశారు. దేశంలోని మైనారిటీలలో అభద్రతాభావం నెలకొనేలా సమైక్యత యాత్రలను నిర్వహిస్తున్నారు. మతం ఆధారంగా దేశ విభజన సమయంలో భారత్‌లో ఉన్న మైనార్టీలు గొప్ప దేశభక్తులు. వారిని ఎప్పుడూ బీజేపీ వ్యతిరేకించలేదు. వ్యతిరేకించదు. సమైక్యత యాత్రల పేరుతో బీజేపీ ప్రభుత్వానికి మతోన్మాదాన్ని అంట కట్టొద్దని మిడతల రమేష్ విజ్ఞప్తి చేశారు.

# ఉపాధి హామీ పనుల పరిశీలించిన ఎంపీడీఓ కే.శ్రీనివాసరెడ్డి




**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలం గుండె మడగల గ్రామంలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను శనివారం ఎంపీడీఓ కే.శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. ఉపాధి శ్రామికులు చేస్తున్న పనులను వారి హాజరు పట్టికను పరిశీలించారు. మస్టర్లో ఏవైనా అవకతవకలు ఉన్నాయేమోనని గమనించారు. సందర్భంగా ఆయన శ్రామికుల ఉద్దేశించి మాట్లాడుతూ.. ఉపాధి శ్రామికులు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఉదయాన్నే ఆరు గంటల్లోపు పనులకు రావాలన్నారు. రోజులో నాలుగు గంటలైనా పనిని తప్పక చేయాలన్నారు. క్షేత్ర సహాయకులు ఇచ్చిన కొలతల మేరకు పనులు నిర్వహించి తగిన వేతనాలు పొందాలన్నారు. అలాగేక్షే త్ర సహాయకులు కూడా ఉపాధి శ్రామికులను త్వరగా పనులకు వచ్చేట్లుగా చేయాల్సి ఉందన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన కొలతలు ప్రకారం పనులు చేయించి రోజు వేతనం 307 రూపాయలు వచ్చే విధంగా పనులు చేయించాలన్నారు. అలాగే శ్రామికులకు కల్పించాలని తాగునీటి సౌకర్యం కల్పించాలని సూచించారు పనులు నాణ్యత పరంగా చేయాలని పనులు నవమాత్రంగా ఉండకూడదు అన్నారు. కాబట్టి ఉపాధి హామీ శ్రామికులు తప్పనిసరిగా సమయపాలన పాటించాలన్నారు. వేసవిని మరి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని పనులు చేయాలన్నారు. వీలైనంత ఎక్కువమంది పనిలోకి వచ్చే విధంగా క్షేత్ర సహాయకులు చూడాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర సహాయకులు సిహెచ్ రమణయ్య ఉపాధి శ్రామికులు ఉన్నారు.

## ముగిసిన జిల్లా క్రీడా శిక్షణ తరగతులు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలోని జవహర్ భారతి కళాశాల డాక్టర్ డి.ఆర్. క్రీడా ప్రాంగణం నందు మే మాసము ఒకటో తేదీ నుండి 31వ తేదీ వరకు జిల్లా క్రీడా అధారిటీ ఆదేశాల మేరకు వేసవి కాల శిక్షణ కార్యక్రమాలను నిర్వహించారు. వాలీబాల్ బాల్, బ్యాట్మింటన్, టెన్నిస్, బాస్కెట్‌బాల్ నందు శిక్షణ తరగతులను నిర్వహించి విద్యార్థిని విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ఈ ముగింపు కార్యక్రమానికి విద్యార్థులందరికీ రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు టీ షర్ట్ బహుమతులుగా అందించారు. అనంతరం కళాశాల పీడీ డాక్టర్ పి. ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ,గత కొన్ని సంవత్సరాలు నుండి ఈ వేసవి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నందుకు అనుమతులు ఇచ్చిన కళాశాల డైరెక్టర్ దొడ్ల వినయ్ కుమార్ రెడ్డికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కళాశాల కరస్పాండెంట్ బి.సుధాకర్ రెడ్డి, ప్రిన్సిపల్ సుబ్రహ్మణ్యం నాయుడికి, ప్రతిదక్కు ధన్యవాదాలు తెలిపారు. ప్రతిరోజు పిల్లలకి ఆటల యందు శిక్షణ ఇవ్వడం వారికి నైపుణ్యతలను నేర్పించడం, ప్రతిరోజు పౌష్టిక ఆహారం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వదయ ఈసీ మెంబర్ మన్నేపల్లి వెంకటేశ్వర్లు, ఫిజికల్ డైరెక్టర్ కోర్సులు, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## షాదీ మంజిల్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కావ్య.



**కావలి, మేజర్‌న్యూస్ :** పట్టణంలో వెంగళరావు నగర్‌లో షాదీ మంజిల్‌లో జరుగుచున్న పనులను శనివారం కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పరిశీలించారు. అనంతరం జరుగుచున్న పనుల్లో నాణ్యతను గుర్తించి నాయకులకు అధికారులకు పలు సూచనలు, సలహాలు చేశారు. అలాగే నాణ్యత లో రాజీ పడకూడదని పనుల్లో నాణ్యత ఉండాలని భవనాన్ని వీలైనంత త్వరగా అందుబాటులోకి తెచ్చేందుకు త్వరితగతిన పనులు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి మున్సిపల్ కమిషనర్ జి. శ్రావణ్ కుమార్, డిఈ సాయిరాం, తెలుగుదేశం పార్టీ నాయకులు ఎస్కే మస్తాన్, స్థానిక వార్డు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేషన్ సరుకుల పంపిణీలో మార్పు

**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** జూన్ 1, 2025 నుంచి వెంకటాచలం మండలంలో రేషన్ సరుకులు ఇకపై ఎండీయుల ద్వారా కాకుండా, రేషన్ డీలర్ల ద్వారా పంపిణీ చేయనున్నారు. ప్రతి నెల 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ఉదయం 8 నుంచి 12 గంటల వరకు, సాయంత్రం 4 నుంచి రాత్రి 8 వరకు పంపిణీ ఉంటుంది. 65 ఏళ్ల పైబడిన, కుటుంబ సహాయం లేని వృద్ధులకు మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 4 వరకు ఇంటికే సరుకులు సరఫరా చేస్తారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వెంకటాచలం మండలం తహసీల్దార్ కోరారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రత్యేక కోర్సులు

**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం బిట్రగుంట ప్రభుత్వ జూనియర్ కళాశాల 2/6/2025వ తేదీ నుండి ప్రారంభం కానుందని కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. శ్రీనివాసరావు తెలిపారు. బిట్రగుంట కళాశాల నందు ఎంపీసీ, బైపిసి, సీఈసీ, హెచ్ఈసి, ఒకేషనల్, ప్రత్యేక కోర్సులు బైపీసీ, ఎంఈసీ గ్రూపులు ఇంగ్లీష్ మీడియం, తెలుగు మీడియంలలో విద్యాబోధన అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. మండలంలో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులపై గ్రూపులలో చేరి ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మరిన్ని వివరాలకు కళాశాల ఆఫీసు నందు సంప్రదించాలని తెలిపారు.

# దూదేకుల విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు





**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు టౌన్ హాల్ నందు జరిగిన నూరుభాష విద్యార్థిని విద్యార్థుల ప్రతిభ ప్రోత్సాహాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు హాజరై విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నెల్లూరు నూరుభాషా కమ్యూనిటీ హాల్‌ని రాష్ట్రంలోనే మోడల్ కమ్యూనిటీ హాల్‌గా నిర్మిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని వివిధ మండలాల నుండి అత్యధికంగా నూరుభాష మహిళలు, పిల్లలు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నెల్లూరు జిల్లా అధ్యక్షులు సలీం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు పీరు మహమ్మద్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డాక్టర్ బాబన్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మస్తానమ్మ, యూత్ అధ్యక్షులు మస్తాన్, వివిధ జిల్లాల అధ్యక్షులు కార్యదర్శులు ముఖ్య నాయకులతో పాటుగా జిల్లా కమిటీ రాష్ట్ర కమిటీ మండల నాయకులు, విద్యార్థులు, కుల సోదరులు పాల్గొన్నారు.




# పొదుపు గ్రూపు మహిళల సమస్యలు పరిష్కరించాలి

- బ్యాంక్ లింకేజీ రుణాలపై విధిస్తున్న అధిక వడ్డీని తగ్గించాలి
- ఇన్సూరెన్స్ పేరుతో బలవంతపు వసూళ్లను ఆపాలి
- చనిపోయిన పొదుపు మహిళల రుణాలను రద్దు చేయాలి
- ఆర్పీలకు కనీస వేతనాలు అమలు చేయాలి



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) నెల్లూరు నగర కమిటీ ఆధ్వర్యంలో నెల్లూరు సిటీ నియోజకవర్గ పరిధిలోని పొదుపు మహిళల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మెప్మా ప్రాజెక్ట్ అధికారి లీలారాణిని కలిసి వినతిపత్రం ఐద్వానాయకులు సమర్పించారు. పొదుపు మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు ఉన్న తీవ్ర పరిస్థితిని వారి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా అఖిల భారత ప్రజా తంత్ర మహిళా సంఘం (ఐద్వా) నెల్లూరు జిల్లా కార్యదర్శి షేక్ మస్తాన్ బి, నగర కార్యదర్శి కత్తి పద్మ మాట్లాడుతూ.. నెల్లూరు సిటీలో పొదుపు మహిళలు వివిధ రకాల సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. తక్షణమే వాటి పరిష్కారానికి తగు చర్యలు చేపట్టాలని ప్రాజెక్ట్ అధికారిని డిమాండ్ చేశారు. పేదరిక నిర్మూలన మహిళల సమగ్ర అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన మెప్మా విభాగం లక్ష్యం దారితప్పి ప్రభుత్వ ప్రచారాలకు వివిధ రకాల సర్వేలకు సిబ్బందిని ఉపయోగించడం సరైనది కాదని అన్నారు. పొదుపు మహిళల సమస్యలు గాలికి వదిలేసారని అన్నారు. యోగా రిజిస్ట్రేషన్లు యాప్‌ల రిజిస్ట్రేషన్లు, సర్వేల రిపోర్టులతో మెప్మా సిబ్బంది పరిమితమయ్యారని అన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పొదుపు మహిళలకు వడ్డీ మాఫీ రుణమాఫీ అమలు చేయలేదని అన్నారు. బ్యాంకు లింకేజీ రుణాలపై అధిక వడ్డీని విధిస్తున్నారని అన్నారు. ఇన్సూరెన్స్‌ల పేరుతో బ్యాంకులు పొదుపు మహిళల వద్ద బలవంతపు వసూళ్లు చేస్తున్నారని అన్నారు. చనిపోయిన పొదుపు మహిళల రుణాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 53, 54 డివిజన్లో ప్రభుత్వ బ్యాంకును ఏర్పాటు చేయాలని కోరారు. ఆర్పీలకు కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. మెప్మా సిబ్బంది పొదుపు మహిళల సమస్యలను పరిష్కరించే చర్యలపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. తీరు మారకపోతే భవిష్యత్తులో ఆందోళన ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నగర అధ్యక్షురాలు ఎన్‌వి సుబ్బమ్మ, నగర నాయకులు కే.సంపూర్ణమ్మ, షేక్ మహమ్మదా, షేక్ సల్మా, షేక్. షాహిన్, వి.లక్ష్మి ఐ.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# 11న పద్మశాలి ప్రతిభా పురస్కారాల కార్యక్రమం



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** 2024-25 సంవత్సరంలో పదవ తరగతి పరీక్షల్లో 500 మార్కులకు పైన సాధించిన పద్మశాలి విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలను అందజేస్తున్నట్లు జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు బుధవరపు బాలాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ సోమా గోపాల్ జానపాటి రామసుబ్బయ్య జొన్నాదుల వేణుగోపాలయ్యలు పేర్కొన్నారు. శనివారం ఆత్మకూరు నియోజకవర్గంలోని సంఘం, తలుపురుపాడు, ఏఎస్పేట, ఆత్మకూరు, రామస్వామి పల్లి, గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ.. జూన్ 11వ తేదీన నెల్లూరులోని డిజిపి కళ్యాణ మండపంలో పద్మశాలి ప్రతిభ పురస్కారాల కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ మేరకు ఆయా గ్రామాల్లోని పద్మశాలి కుల బాంధవుల ఇళ్లకు వెళ్లి కరపత్రాలను అందజేసి ప్రతిభా పురస్కారాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ ఆహ్వానించారు. పదవ తరగతి పరీక్షల్లో 500 పైన మార్కుల వచ్చిన విద్యార్థినీ విద్యార్థులు నెల్లూరులోని సిరి థియేటర్ ఎదురుగా ఉన్న లక్ష్మీ శ్రీనివాస డిజిటల్ ప్లాజా నందు మార్కు లిస్టు కుల ధ్రువీకరణ పత్రాన్ని అందజేయాలని తెలిపారు. ఆత్మకూరు నియోజకవర్గం సంగం మండలం పద్మశాలి ప్రతినిదులు బొడిచర్ల రవి మాగం గిరి ఏఎస్ పేటలో పద్మశాలి ప్రతినిధులు సోమల సంజీవయ్య నారాయణ రమేష్ తలుపురుపాడు గ్రామ ప్రతినిధి పాల పెంచలయ్య ఆత్మకూరు పట్టణంలో గల పద్మశాలి ప్రతినిధి కోనం తిరుపతయ్యను రామస్వామి పల్లిలో పద్మశాలి సంఘ ప్రతినిధి వద్ది వెంకటేశ్వర్లును కలిసి కరపత్రాలు ఇచ్చి కార్యక్రమానికి ఆహ్వానం పలికారు పద్మశాలి ప్రతిభ పురస్కారాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నెల్లూరు జిల్లా పద్మశాలి సంఘ ప్రతినిధులు బుధవరపు బాలాజీ, సోమ గోపాల్, జానపాటి రామసుబ్బయ్య, వేణుగోపాలయ్య కోరారు.

# సిటీ వైసీపీ కేడర్‌లో నూతన జోష్



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు సిటీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు శనివారం 52వ డివిజన్ నుంచి కార్యకర్తలు చేరేందుకు క్యూ కట్టారు. దీంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తలు జోష్ పెరిగింది. 52వ డివిజన్ వైసిపి ఇన్‌చార్జ్ మహబూబ్ బాషా ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నుంచి 20 మైనార్టీ కుటుంబాలు కలిసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి సాదరంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత ఉంటుందని.. తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవడమే లక్ష్యంగాలి ప్రతి కార్యకర్త పనిచేయాలని సూచించారు.

# బంగారు కుటుంబానికి ఆర్థిక సాయం



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమక్షంలో దత్తత తీసుకున్న ఎడవల్లి గ్రామానికి చెందిన జ్ఞానమ్మ బంగారు కుటుంబానికి పడమటి నాయుడుపల్లి గ్రామానికి చెందిన సాహెూ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, నిష్ బిట్ సాఫ్ట్ వేర్ కంపెనీ అధినేత మార్గదర్శి పడచల నాగేశ్వరరావు శనివారం లక్ష రూపాయల నగదు సహాయాన్ని ఆర్డీవో పావని సమక్షంలో అందజేశారు. ఈ నగదును వారి కుటుంబ జీవనోపాధి కోసం మేకలు కొనేందుకు ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా బంగారు కుటుంబంగా ఎంపిక చేయబడ్డ జ్ఞానమ్మ కుటుంబాన్ని తాను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమక్షంలో దత్తత తీసుకోవడం జరిగిందని, అందులో భాగంగా వారికి ఉపాధి నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నానని, అంతేకాకుండా వారి నలుగురు బిడ్డలకు చదువు చెప్పించే బాధ్యతను తానే తీసుకుంటానని అన్నారు.

# ఎంతో సంతృప్తితో వెళ్తున్నా..

- డివిజనల్ సహకార అధికారి బాలిరెడ్డి సుధా భారతి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు డివిజనల్ కో ఆపరేటివ్ అధికారిగా విధులు నిర్వహించే అవకాశం నాకు రావడం మహద్భాగ్యంగా భావించానని బాలిరెడ్డి సుధా భారతి అన్నారు. ఆమె పదవీ విరమణ చేస్తున్న సందర్భంగా శనివారం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సమావేశ మందిరంలో అభినందన సమావేశం నిర్వహించారు. కార్యక్రమాన్ని పురస్కరించుకుని రాపూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈఓ ఎస్వీ నరసింహం యాదవ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగులకు ఉద్యోగ విరమణ సహజమని, వృత్తిలో ఉన్నప్పుడు చేసిన సేవలే చిరకాలం గుర్తుండిపోతాయని అన్నారు.అనంతరం సుధా భారతి దంపతులను శాలువా కప్పి సన్మానించారు. శేష జీవితాన్ని సుఖమయంగా కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సీఈవో శ్రీనివాసరావు, డీసీవో గుర్రప, మురళీకృష్ణ యాదవ్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

# సింహపురి సాహితీ దిగ్గజం.. ఎంఆర్ ప్రసాద్

- బౌతికంగా దూరమైనా.. సేవల రూపంలో జీవించే ఉంటారు..
- ప్రపంచ తెలుగుసమాఖ్య నెల్లూరు రీజనల్ చైర్మన్ బలరామయ్యనాయుడు



**నెల్లూరు/వేదాయపాళెం, మేజర్‌న్యూస్ :** పద్యకళానిధి బిరుదాంకితుడు, నెల్లూరు విఆర్ కళాశాల విశ్రాంత ఆంధ్రోపన్యాసకులు స్వర్గీయ మెట్టు రామచంద్రప్రసాద్ సింహపురి సాహితీ దిగ్గజంగా చిరస్థాయి కీర్తిని తనవెంట తీసుకెళ్లారని ప్రపంచ తెలుగు సమాఖ్య నెల్లూరు రీజనల్ చైర్మన్ నలుబోలు బలరామయ్య నాయుడు కొనియాడారు. శనివారం ఆయన విడుదల చేసిన ప్రకటనలోని వివరాలిలా ఉన్నాయి. విఆర్ కళాశాలలో తెలుగు అధ్యాపకులుగా పనిచేస్తూ 1970లో కోళ్ల పరిశ్రమలోకి అడుగుపెట్టిన ఎంఆర్ ప్రసాద్ 1973 నుంచి తనకు ఏర్పడిన 52 ఏళ్ల ప్రయాణంలో ఆయన తుదిశ్వాస వరకు చెక్కు చెదరకుండా కొనసాగించామన్నారు. నెక్ పుట్టుకలో బీవీ రావుకు సన్నిహితులుగా వ్యవహరించిన ఎంఆర్ ప్రసాద్ అన్ని ప్రాంతాల్లోనూ జోన్ల ఏర్పాటుకు కృషి చేశారన్నారు. నెల్లూరు జోన్కు మొట్టమొదటి చైర్మర్‌గానూ.. సెంట్రల్ కమిటీ సభ్యుడిగానూ, అగ్రో కార్పెక్స్ డైరెక్టర్గానూ వ్యవహరించిన ఆయన మంచి పేరు తెచ్చుకున్నారన్నారు. సింహపురి గడ్డపై పురుడుపోసుకున్నఎందరో మహనీయులు సమాజాభివృద్ధి కోసం జీవితాలనే త్యాగం చేసి చరిత్రపుటల్లో చిరస్థాయి కీర్తితో నిలిచి.. జన్మలను సార్ధకం చేసుకున్నట్లు చరిత్ర చెబుతుందన్నారు. అలాంటి అరుదైన కోవకు చెందిన గొప్పవ్యక్తుల సరసన మానవతావాది. విఆర్ కళాశాల రిటైర్డ్ తెలుగు అధ్యాపకుడు, బ్రహ్మశ్రీ పోలూరి హనుమజ్జానకీరామశర్మస్మారక పురస్కార గ్రహీత, స్వర్గీయ మెట్టు రామచంద్రప్రసాద్ ఒకరుగా స్థానం దక్కించుకోవడం గర్వకారణమన్నారు. కళారంగాల ద్వారా ప్రజలను మేల్కొలుపుతూనే వారిలో చైతన్యం తీసుకురావడానికి చూపిన చొరవ.. చేసిన కృషి భావితరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయనడంలో సందేహం లేదన్నారు. నెల్లూరు మండలం కవిపండితులకు అనాదిగా నిలయం. ఇది కవిత్రయంలోని తిక్కన, ఎర్రనల జన్మభూమి అని. ఆధునికులలో దువ్వూరి రామిరెడ్డి, వేదం వెంకటరాయశాస్త్రి, దీపాల పిచ్చయ్యశాస్త్రి, మరుపూరు కోదండరామిరెడ్డి, మోచర్ల రామకృష్ణయ్య ప్రభృతులు నడయాడిన పినాకిని తీరమిదన్నారు. ఆ కోవలో అచట పుట్టిన చిగురు కొ మ్మయిన చేవ అనడానికి నిదర్శనం మెట్టు రామచంద్ర ప్రసాద్ అన్నారు. ఎంఆర్ ప్రసాద్ ఈ ఏడాది మే నెల 22న మరణించడం సాహితీ రంగానికి తీరని లోటన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతిని, కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు.

# ధూమపానం వల్ల ప్రాణాపాయం తప్పదు

- ప్రపంచ పొగాకు నివారణ దినోత్సవం మే 31
- నారాయణ డెంటల్ హాస్పిటల్ డా.నటరాజన్ కన్నన్




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (పిఎంపి అసోసియేషన్) ఆధ్వర్యంలో శనివారం, నారాయణ డెంటల్ కాలేజ్ హాస్పిటల్ సమావేశ మందిరంలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం (వరల్డ్ నో టుబాకో డే) సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఇందులో భాగంగా 'పొగాకు విముక్తి ఆందోళన' అనే కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నారాయణ డెంటల్ హాస్పిటల్ ఓరల్ మెడిసిన్ విభాగాధిపతి డా. నటరాజన్ కన్నన్ మాట్లాడుతూ.. నేటి ఆధునిక జీవనశైలిలో వయస్సుతో సంబంధం లేకుండా బాలురు సైతం పొగాకు ఉత్పత్తులకు బానిసలుగా మారుతున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) ప్రతి సంవత్సరం మే 31వ తేదీన ప్రపంచ పొగాకు వ్యతిరేక దినాన్ని నిర్వహిస్తూ అవగాహన పెంచుతోంది. ఈ సంవత్సరం (2025) థీమ్– 'ధూమపానం వల్ల ప్రాణాపాయం తప్పదు' అనే నినాదంతో ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ముందుకు వచ్చింది. పొగాకు ఉత్పత్తుల్లో ఉండే హానికర రసాయనాలు మెదడు, గుండె, ఊపిరితిత్తుల రక్తప్రసరణను తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. సిగరెట్, గుట్కా, ఖైని, నమలే పొగాకు వాడకాలు నోరు, శ్వాసకోశ క్యాన్సర్లకు దారితీస్తాయి. పొగ తాగడం వలన ఆయుష్కాలం తగ్గిపోతుందని' అన్నారు. అనంతరం నారాయణ డెంటల్ హాస్పిటల్ కోఆర్డినేటర్ డా. కొలపర్తి వెంకట సునీల్ కుమార్ మాట్లాడుతూ.. 'ప్రపంచంలో ఇప్పటికీ అత్యంత తీవ్రమైన ఆరోగ్య సమస్య క్యాన్సర్. దీనికి ప్రధాన కారణం పొగాకు వాడకం. పొగాకు వల్ల జరిగే నష్టం ఎయిడ్స్ లేదా ప్రకృతి వైపరీత్యాల కంటే అధికంగా ఉంది. ముఖ్యంగా యువత, విద్యార్థులు ఈ వ్యసనాలకు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. సిగరెట్, బీడి, గుట్కా లాంటి పొగాకు ఉత్పత్తులు క్యాన్సర్, పక్షవాతం, కంటి చూపు మందగింపు, జ్ఞాపకశక్తి, ఆలోచనాశక్తి క్షీణత, ఊపిరాడే శక్తి తగ్గిపోవడానికి ప్రధాన కారణాలు. ఇవి యువతను నిర్వీర్యం చేస్తున్నాయి. అందువల్ల వాటిని బహిష్కరించాల్సిన అవసరం ఉంది' అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, యువతలో అవగాహన పెంచేలా పలు కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అనంతరం పిఎంపి అసోసియేషన్ ఆధ్వర్యంలో దంతవైద్యులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ డెంటిస్ట్రీ హెచ్ఓడి డా. కృష్ణకుమార్, ఓరల్ సర్జన్ ప్రొఫెసర్ డా. రమేష్ కుమార్, ఓరల్ మెడిసిన్ ప్రొఫెసర్ డా. స్వప్న శ్రీదేవి, అనుముల జయప్రకాష్, జిల్లా పిఎంపి గౌరవాధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు, నరసాపురం ప్రసాదు, ఉప్పలపాటి రామదాసు, పి.మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# యోగాలో అందరూ భాగస్వాములు కావాలి : డాక్టర్ కరుణాకర్

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** యోగాంధ్ర కార్యాచరణలో భాగంగా 4 రోజులపాటు జరిగిన కోవూరు మండల ఆఫీస్, లెగుంటపాడు యోగ ట్రైనింగ్ ప్రోగ్రాంలో ప్రభుత్వ హోమియో వైద్యశాల అధికారి డా కరుణాకరు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చికిత్సకు వెళ్లినపుడు గంటలు తరబడి వెచి చుసె ఓపిక ఉంది కాని యోగాసనాలు, వ్యాయమం చేయడానికి సమయం, ఓపిక ఓపిక ఉండట్లేదని తెలిపారు. మంచి బాటలో నడవాలని సూచించారు. యోగాలు అందరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు. అలాగే ట్రైనీలకు యోగ ఆవశ్యకత గురించి తెలపడమె కాకుండా రేపటి నుండి ఈ కార్యక్రమాన్ని గ్రామస్తాయి లోకి ఏలా తీసుకుని వెళ్లాలి వారిని ఏలా ట్రైన్ చెయ్యాలి జూన్ 21న జరిగె అంతర్జాతీయ యోగడేలో పాల్గొనెలా తయారు చెయ్యాలో వివరించారు. అందరు మందులతో రోగాలు తగ్గుతాయి యోగ ఏందుకు అని ఆలోచిస్తుంటారు. కాని అది తప్పు మందులతో రోగం తగ్గుతుంది, నియంత్రణలో ఉంటాయి కాని మన మనసు, శరీరం ఉత్తేజితం అయ్యి మనం పూర్వపు శక్తిని పొందడానికి మళ్లీ ఉత్సాహంగా ఉండడానికి అవసరం అని చెప్పారు. అని దీన్ని అందరు సరిచెసుకుని, అలానే రోజు ప్రభుత్వ హోమియో వైద్యశాలలో గంటపాటు



యోగ గురువులచే యోగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. వచ్చిన రోగులకు, ఇనమడుగు గ్రామ ప్రజలకు ఈ యోగ డే గురించి, రిజిస్ట్రేషన్స్ గురించి వివరిస్తు చైతన్యపరుస్తున్నారు. ఈ కార్యక్రమంలో వైద్యశిబ్బంది వెంకటెశ్వర్లు, జ్యోతి యోగ ట్రైనీలు శ్యామల, రమేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలు ఇలానె జూన్ 21 వరకు సాగుతాయని హోమియోవైద్యులు డా కరుణాకర్ తెలిపారు.

## మురళీమోహన్ రాజుకు.. రచయితగా గౌరవ డాక్టరేట్



**నెల్లూరు/వేదాయపాళెం, మేజర్‌న్యూస్ :** పినాకినీ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు కె.మురళీమోహన్‌రాజును రచయితగా గౌరవ డాక్టరేట్ వరించింది. ఇంటర్నేషనల్ అచీవ్మెంట్ అవార్డ్స్, ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ అకాడమీ, రియల్బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సంయుక్త ఆద్వర్యంలో వివిధ రంగాల్లో ప్రతిభ కనబరచిన ప్రముఖులకు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారంచుట్టారు. అందులో భాగంగానే శనివారం తమిళనాడు రాష్ట్రం. హొసూరులోని పార్ట్యూన్ హొటల్ నందు గౌరవ డాక్టరేట్ ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈక్రమంలో నెల్లూరు జిల్లావాసి. సామాజికవేత్త, రచయిత. పినాకినీ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు కె.మురళీమోహన్‌రాజు సేవలను పరిగణలోకి తీసుకున్న నిర్వాహకులు రచయితగా గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో విశ్రాంత అసిస్టెంట్ జడ్జి డాక్టర్ జె.హరిదాస్, కరాటే వరల్డ్ రికార్డ్ హోల్డర్ డాక్టర్ కరాటే శ్రీనాద్, విశ్రాంత అసిస్టెంట్ కమీషనర్ డాక్టర్ లయన్ ఎస్బి చబ్బి. విశ్రాంత డిప్యూటీ కమీషర్ ఆఫ్ పోలీస్ బిఎస్ అంగడి తదితరులు పాల్గొన్నారు.

## కావలి సబ్ జైల్లో న్యాయ విజ్ఞాన సదస్సు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో స్థానిక సబ్ జైల్లో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సును లోక్అదాలత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ జి.విక్రమసిన్హా హాజరయ్యారు. ఈ సబ్ జైల్ ఆవరణలో ఉన్న రిమాండ్‌లో ఉన్న వారికి సౌకర్యాలు సక్రమంగా ఉన్నాయా.. లేదా ప్రభుత్వ మెనూ పాటిస్తున్నారా.. లేదా అని అడిగి తెలుసుకుని, వారికి కొన్ని చట్టాలను గురించి క్షుణ్ణంగా వివరించారు.అలాగే సమాజంలో తెలిసో తెలియకో పొరపాట్లు తప్పిదనాలు సహజమేనని, రిమాండ్‌కు వచ్చిన తర్వాత ప్రతి మనిషి పరివర్తన చెంది, చెడు ప్రభావాలను విడిచి నేర ప్రవృత్తికి దూరంగా ఉండాలని సమాజంలో మంచిగా జీవించాలని అని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వం అందిస్తున్న ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకొని మంచిగా మెలగాలని తెలిపారు. కార్యక్రమంలో లీగల్ మెంబర్ ఐ.సాయిప్రసాద్, ఎం.మాలకొండరెడ్డి, జైల్ సూపర్నెంట్ చిన్న సుబ్బయ్య, జైల్ సిబ్బంది లోకఅదాలత్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా ఫించన్లు పంపిణీ



**కావలి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫించన్లు విధానం ప్రతినెలా ఒకటో తేదీన లబ్ధిదారులకు అందచేయాలని ఉద్దేశంతో ఒకటో తేదీన ఆదివారం కాబట్టి 31 తేదీన శనివారం అంటే ఒకరోజు ముందుగానే ఎన్టీఆర్ భరోసా ఫించన్లు కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పట్టణంలో బాపూజీ నగర్, విఆర్ నగర్ నందు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్‌కుమార్, వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు చంద్రశేఖర్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కోవిడ్ ప్రబలకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

● రాష్ట్రం లో ఇప్పటికే పలు చోట్ల కోవిడ్ కేసులు నమోదయ్యాయి
● ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** గత కొన్ని రోజులుగా రాష్ట్రంలోని పలు చోట్ల కోవిడ్ కేసులు నమోదయ్యాయని, రాష్ట్ర ప్రజలందరూ ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని ఏపీ వక్ఫ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ సూచించారు. రాష్ట్రంలో కోవిడ్ కేసులు నమోదవుతున్న నేపథ్యంలో ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ రాష్ట్ర ప్రజలకు పలు సూచనలు చేస్తూ శనివారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. కేసులు తక్కువగానే ఉన్నా అప్రమత్తంగా ఉండటం అత్యంత అవసరమని, ముందస్తు జాగ్రత్తలతో మన కుటుంబాలను సమాజాన్ని రక్షించవచ్చునని తెలిపారు. మనం తీసుకునే చిన్న జాగ్రత్తలు పెద్ద ప్రమాదం నుంచి రక్షిస్తాయని తెలిపారు. ప్రత్యేకంగా గర్భిణీలు, చిన్నపిల్లలు మధుమేహం, ఊపిరితిత్తుల హృదయ సంబంధిత వ్యాధులు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో మాస్క్ ధరించాలని, చేతులను తరచూ సబ్బుతో కడగాలని, ఎల్లప్పుడూ హ్యాండ్ శానిటైజర్ కలిగి ఉండాలని, దగ్గు జలుబు జ్వరం శ్వాస సంబంధిత ఇబ్బందులు కనిపిస్తే ఆలస్యం చేయకుండా కోవిడ్ పరీక్ష చేయించుకోవాలని కోరారు. కోవిడ్ పట్ల మన బాధ్యత గల ప్రవర్తనే మన సామాజిక భద్రతకు మార్గం అవుతుందని, ఎవరు భయపడాల్సిన పనిలేదని, అప్రమత్తతతో ఉండటమే గొప్ప ఆయుధం అని తెలిపారు. సమస్యలను ఎదుర్కొనేందుకు టీడీపీ ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని, ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో తగు ఏర్పాట్లు చేసి ఉన్నారని తెలియజేశారు.

# వరి సాగులో కలుపు నివారణ కీలకం



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** ఎడగారు వరి సాగులో కలుపు నివారణ కీలకమని శాస్త్రవేత్త డాక్టర్ వినీత అన్నారు. మండలంలోని చౌక చర్ల మరియు వారిని గ్రామాలలో శనివారం కృషి విజ్ఞాన కేంద్రం నెల్లూరు వారి ఆధ్వర్యంలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు ఖరీఫ్ సీజన్‌కు అనువైన పంట యొక్క సూచనలను శాస్త్రవేత్తలు అలాగే వ్యవసాయ అధికారులు రైతులకు సూచించడం జరిగింది. ముఖ్యంగా కలుపు నివారణ విషయంలో రైతులు ముందస్తు చర్యలు తీసుకుంటే అధిక దిగుబడిని సాధించవచ్చునని తెలిపారు. అలాగే కేఎన్ఎం 733 రకానికి చెందిన నారుమడి పీకే సమయానికి వారం ముందు తరచుగా నారుమడులో నీరు పెడుతూ తీస్తూ ఉండాలని తెలిపారు. దీనివల్ల నారు పీకే సమయంలో తెగకుండా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు మధురిమ, వెంకట కృష్ణయ్య మత్స్యశాఖ అధికారి హరి, వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు మున్సిపల్ అభివృద్ధికి ప్రత్యేకంగా ప్రణాళికలు, నిధులు

● అధికారులు, ప్రజాప్రతినిధులకు సమన్వయం అవశ్యకం
● వైసిపి ఉడతబెదిరింపులకు భయపడేదిలేదు : మంత్రి ఆనం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మున్సిపాలిటీ అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి, అవసరాలు తీర్చేందుకు బోలెడుప్రణాళికలతో ముందుకెళు తున్నామని, నిధులు సాధిస్తున్నానని, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయ కులు సమన్వయంతో అభివృద్ధి పనులు చేయాలని మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి సూచించారు. శనివారం మధ్యాహ్నం ఆత్మకూరు పట్టణం లోని ఆర్అండ్‌బి అతిథిగృహంలో ఏర్పాటుచేసిన అధికారుల సమీక్షా సమా వేశంలో ఆయన ప్రసంగిస్తూ అన్నిఅంశాలగురించి సంబంధిత అధికారు లతో సమీక్ష నిర్వహించారు. నిధుల కొరతలేకుండా సాధిస్తున్నామని, అవస రాలను ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రతిపాదించాలని, ప్రాధాన్యత క్రమంలో ఆయా పనులు చేపడతామని ఆనం వెల్లడించారు. ఆత్మకూరులో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ఇప్పటికే 53కోట్ల రూపాయలు మంజూరు చేయించామని, ఇంకా అవసరమేరకు మరో 50కోట్లు సాధిస్తామని రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. త్రాగునీరు, రోడ్లు,డ్రైన్ల నిర్మాణాలు, వీధిదీపాలు సక్రమంగా నిర్వహించాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చూడాలని ఆయన సూచించారు. ఆత్మకూరు మున్సిపాలిటీ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధపెట్టామన్నారు. నెల్లూరు-ముంబాయి జాతీయ రహదారినుండి ఆత్మకూరు పట్టణంలోకి నాలుగులైన్లరహదారి, డివైడర్లు, సెంట్రల్‌లైటింగ్‌కోసం 6.3కోట్ల రూపాయలు మంజూరుచేయించగా టెండర్ దశలో ఉందని, త్వరలో పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయిస్తామన్నారు. ఇళ్ళులేని పేదలకు సత్వరమే గుర్తించి ఇంటినివేశనస్థలాలు ఇచ్చి ఇళ్ళు మంజూరుచేయాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు. టిడ్కో గృహసముదాయంలో ఓవర్‌హెడ్ ట్యాంకు ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధంచేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆర్డీవో బి.పావని, పిఆర్ ఎస్ఇ అశోక్‌కుమార్, మున్సిపల్ కమీషనర్ సి.గంగాప్రసాద్, ఇరిగేషన్ ఇ.ఇ ఆర్.వెంకటేశ్వర్లు, తహశిల్దారు సోమ్లానాయక్, ఐసిడిఎస్ సిడిపివో పి.సునీలత, సూపర్‌వైజర్లు ఎం.రత్నమ్మ, ఎన్.కేశవనారాయణమ్మ, ఎన్.నాగేశ్వరి, పలువురు వివిధ శాఖల ఇంజనీర్లు, మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, వైస్‌చైర్మెన్ సర్దార్, కౌన్సిలర్లు సూరా భాస్కరరెడ్డి, షేక్ గౌస్‌బాషా, మాదాల శ్రీనివాసులునాయుడు, గంధళ్ళవేణు, కొప్పోలు రమాదేవి, పొదమేకల పెంచలయ్యయాదవ్, మహబూబ్‌బాషా, పట్టణ టిడిపి అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్‌కమిటీ చైర్మెన్‌గా ప్రతిపాదించబడిన ఆరికట్ల జనార్ధన్ నాయుడు, మర్రిపాడు మండల టిడిపి అధ్యక్షుడు దేవరాల గంగాధర్‌యాదవ్, తెలుగుదేశం నాయకులు తాళ్ళూరు గిరినాయుడు, కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, కిలారి సుబ్రహ్మణ్యంనాయుడు, పులిమి శైలజారెడ్డి, దావా పెంచలరావు, కేతా విజయభాస్కరరెడ్డి,చంద్రా వెంకటసుబ్బానాయుడు, మద్దినేని నారాయణ, కొండ్రెడ్డి రమణారెడ్డి, వల్లూరు వెంకటరమణారెడ్డి, కాటంరెడ్డి నారసింహారెడ్డి, శాఖమూరు నారాయణనాయుడు, గోరీషబ్బీర్, తోటేటి వెంకటయ్య, గోరీ షబ్బీర్, దామినేని పెంచలనరశింహులునాయుడు, గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, తోట సుబ్బారావు, దోర్నాదుల సురేష్‌బాబు, పొన్నూరు హరతత్తయ్య, పరిటాల సత్యనారాయణ, కొప్పోలు చిన్నపురెడ్డి, దాసరి మధుసూధనరావు, బాలకృష్ణ,కాపా వెంకటసుబ్బయ్య,పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పండుగలాగా మండలంలో పింఛన్ల కార్యక్రమం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలంలో శనివారం వృద్ధులు, వికలాంగులు, వితంతువులు తదితరులకు పెన్షన్ కార్యక్రమం గ్రామగ్రామాన పండుగలా సాగింది. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాలమేరకు అన్ని గ్రామాల్లో తెలుగుదేశం ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ముమ్మరంగా పాల్గొని సిబ్బందితో కలిసి పెన్షన్లు పంపిణీచేశారు. గ్రామగ్రామాన, వాడవాడలా ఎక్కడ చూసినా టిడిపి శ్రేణులు, సిబ్బంది సమూహంగా వెళ్ళి పెన్షన్లు అందజేశారు. మండలంలో తెలుగుదేశం నాయకులు సుంకరపెంచలచౌదరి, కేతా విజయభాస్కరరెడ్డి, దావా పెంచలరావు, షేక్ ఖాజావలి, కొండ్రెడ్డి రమణారెడ్డి, మద్దినేని నారాయణ, వల్లూరు వెంకటరమణారెడ్డి, దామినేని పెంచలనరశింహులునాయుడు, ఇప్పగుంట పెంచలయ్య, కిలారి సుబ్రహ్మణ్యం నాయుడు, రావిళ్ళ వెంకటేశ్వర్లు, తూమాటి తిరుపతినాయుడు, రామిరెడ్డి మోహన్‌రెడ్డి, ఇంకా పలువురు నాయకులు ఉదయం నుండి మధ్యాహ్నంలోపే 94శాతం పెన్షన్లు పంపిణీ చేశారు.



# వీర్లగుడిపాడును మండలకేంద్రానికి అనుసంధానం చేస్తాం

● 25కోట్లతో వంతెన, రోడ్డు ● ఏడాదిలోపు నిర్మాణం : మంత్రి ఆనం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** మండలకేంద్రానికి దూరంగా ఉన్న సంగం మండలం వీర్లగుడిపాడును మండలానికి చేరువచేసేలా ప్రత్యేక చర్యలు తీసుకోనున్నామని, 25కోట్ల రూపాయలతో అనుసంధానరోడ్డు, బొగ్గేరుపై వంతెన నిర్మిస్తామని, ఏడాదిలోపు పూర్తిచేస్థామని రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వెల్లడించారు. శనివారం ఆత్మకూరు నియోజకవర్గంలోని సంగం మండలం వీర్లగుడిపాడులో పర్యటించిన మంత్రి రామనారాయణరెడ్డి తొలుత ఇంటింటికెళ్ళి వృద్ధులు, వితంతు వులు, వికలాంగులు తదితరులకు పెన్షన్లు పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో నిర్మించిన సిమెంటురోడ్డును మంత్రి ప్రారంభించారు. తదుపరి వంతెన,రోడ్డు నిర్మాణాలకు స్థలపరిశీలనగావించారు. అధికారులతో ప్రతిపాదిత అంచనాలు గురించి చర్చించారు. ఈసందర్భంగా మంత్రి రామనారాయణరెడ్డి మాట్లాడుతూ మారుమూల గ్రామం, తరచూ వరదలసమయంలో అటుపెన్నా, ఇటు బొగ్గేరులతో జలదిగ్బంధంలో చిక్కుకొని పడవలద్వారా ఆహారాన్ని అందించి వరదసహాయకచర్యలు చేపట్టే వీర్లగుడిపాడు గ్రామాన్ని మండల కేంద్రానికి అనుసంధానంచేసేలా, బాహ్యప్రపంచానికి సంబంధాలు మెరుగుపరిచేలా కృషిచేస్తున్నామన్నారు. 25కోట్ల రూపాయలతో రోడ్డు, వంతెనలకు అంచనాలు సిద్ధంచేశామని, త్వరలో ప్రభుత్వ అనుమతి తీసుకొని పనులు ప్రారంభించి ఏడాదిలోగా పనులు పూర్తిచేయిస్తామని ఆనం వెల్లడించారు. దాంతో మండలకేంద్రానికి



వెళ్ళేందుకు 30కిలోమీటర్ల దూరం 15కిలోమీటర్లకు తగ్గుతుందన్నారు. ప్రజలకు వ్యయప్రయాసలు తగ్గుతాయన్నారు. గ్రామంలో అన్ని సిమెంటురోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నానని రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. మారుమూల గ్రామాల్లో సైతం ప్రజల సమస్యలు పరిష్కరించే, అవసరాలు తీర్చే, అధికనిధులతో సౌకర్యాలు సమకూర్చే ప్రభుత్వం తమ కూటమిదని ఆనం పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఆర్డీవో బి.పావని, పంచాయతీరాజ్ ఎస్ఇ అశోక్‌కుమార్, తహశిల్దారు సోమ్లానాయక్, ఎంపిడివో షాలెట్, టిడిపి నాయకులు తాళ్ళూరు గిరినాయుడు, కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, బాణా శ్రీనివాసులురెడ్డి, తుమ్మల చంద్రారెడ్డి, కిలారి సుబ్రహ్మణ్యంనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవ అవగాహన సదస్సు

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** ప్రపంచ పొగాకువ్యతిరేక దినోత్సవం అవగాహన సదస్సును శనివారం వింజమూరులోని డాక్టర్ మాశిలామణి వైద్యశాల నందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన రోగులను ఉద్దేశించి మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తుల వల్ల కలిగే వ్యాసులు తీసుకోవలసిన జాగ్రత్తలు నివారణ చర్యలు గురించి తెలియజేశారు. అలాగే ఉదయగిర ఆత్మకూరు కలిగిరి గుండెమడగల తదితర గ్రామాలలో పదార్థం ఎక్కువగా పండిస్తున్నారు. ఈ పొగాకు బ్యారెన్‌లలో క్యూరింగ్ చేసే సమయంలో ఆ వ్యక్తులకు చర్మ వ్యాధులు సంభవించే అవకాశం ఉంటుందన్నారు అలాగే చుట్టలు బీడీలు పాన్ పరాగులు కిల్లి నశింపొడి తదితర పదార్థాలన్నీ పొగాకుతోనే ఉత్పత్తి అవుతాయి అన్నారు. వీటిని వాడటం వల్ల దీర్ఘకాలిక వ్యాధులకు గురికావాల్సి వస్తుందని తెలిపారు.

**పొగాకు వాడటం వల్ల వచ్చే వ్యాధులు :** నోటి క్యాన్సరు దంత క్యాన్సరు నాలుక క్యాన్సరు ఊపిరితిత్తుల క్యాన్సరు గొంతు క్యాన్సరు బ్రెస్ట్ క్యాన్సరు గుండెపోటు వ్యాధులకు గురికావాల్సి వస్తుందని తెలిపారు. ఇలాంటివి సంభవించినప్పుడు వెంటనే వైద్యుని సంప్రదించాలని తెలిపారు. ఆంధ్ర తెలంగాణ ప్రాంతాలలో స్త్రీలు సైతం పొగాకు ఉత్పత్తులు తీసుకోవడం వల్ల పిల్లల పుట్టకపోవడం అబార్షన్ కావడం జరుగుతుందన్నారు.

**ఈ సంవత్సరం స్లోగన్ :** ప్రకాశవంతమైన ఈ పొగాకు ఉత్పత్తుల వెనుక దాగి ఉన్న చీకటి రహస్యాలు తరిమేయాలి అనే అంశంపై ప్రపంచ ఆరోగ్య



సంస్థ నినాదాలు ఇచ్చిందన్నారు. ప్రజా ప్రతినిధులు ఈ అంశంపై తీవ్రంగా పరిగణించి పొగాకు ఉత్పత్తులను నిషేధించేలా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు పొగాకు ఉత్పత్తులపై పొగాకు వాడకం ప్రమాదకరమని ప్రకటనలు ఇస్తున్నారని వాటిని అమలు చేసే విషయంపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. కనుక ప్రజాప్రతినిధులు చెత్త శుద్ధితో ఈ అంశాలను పరిశీలించి తగినటువంటి చర్యలు తీసుకుని ఉత్పత్తులను నిషేధించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యశాల సిబ్బంది రోగులు తదితరులు ఉన్నారు.

# స్మశాన వాటికలో నాలుగు దహనశాలలకు శంకుస్థాపన



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణం ఉత్తర శివార్లలోని రోటరీ క్లబ్ స్మశాన వాటికలో నాలుగు దహనశాలలకు శంకుస్థాపన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి శనివారం ప్రారంభిచారు. అంకినపల్లి రమేష్‌రెడ్డి తన సొంత నిధులతో సుమారు రూ.40 లక్షలు వెచ్చించి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య మాట్లాడుతూ.. శివుడు నెలకొని ఉండే స్మశానం దేవాలయంతో సమానమని స్మశాన వాటికను ఆధునీకరించడానికి ముందుకు వచ్చిన దాతను ఈ సందర్భంగా అభినందించారు. కావలి పట్టణంలో ఉత్తరం వైపున ఉన్నటువంటి స్వర్గధామం కావలి హిందువుల పాలిట దేవాలయం అని, ఈ స్మశాన వాటికను రమేష్ రెడ్డి దాతృత్వంతో రోటరీ క్లబ్ వారి ఆధ్వర్యంలో శంకు స్థాపన చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ వారి అందరినీ కూడా పేరు పేరున అభినందిస్తున్నానన్నారు. దాతలు పోతూ తీసుకుపోయేది కీర్తి మాత్రమే అని, ఎన్ని కోట్లు గడించినా ఎన్ని ఆస్తులు సంపాదించినా ఆఖరికి ఆరు అడుగుల నేలే మనదని, మిగతాదంతా కూడా కీర్తి కోసమే అని అందుకే ఈ ప్రాంత అభివృద్ధికి ముందుకు వచ్చినటువంటి రమేష్ రెడ్డిని అభినందిస్తున్నానని అన్నారు. గతంలో కూడా ఎంతో మంది దాతలు దర్శి సేవా సంస్థ, డాక్టర్ ఓబయ్య, ఈవిఎస్, అభ్యుదయ సేవా సంస్థ, కనమర్లపూడి కోటేశ్వరరావు, ఇలా ఎంతో మంది దాతలు కూడా స్మశాన వాటికను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. కావలిలో బాల కృష్ణారెడ్డి రెడ్డి ఏర్పాటు చేసినటువంటి స్మశాన వాటిక, దివంగత కలికి యానాది రెడ్డిని ఖననం చేసిన పాపిరెడ్డి చెరువు పక్కన ఉన్న స్మశాన వాటిక, ఇలా ఈ మూడు ప్రాంతాలను దాతలు ముందుకువచ్చి అభివృద్ధి చేస్తే నిజంగా మన జన్మభూమికి మనం రుణం తీర్చుకున్నట్లవుతుందని తెలిపారు. స్మశాన వాటికల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని కోరారు.

## ఆలయ పున:నిర్మాణంకు నిధులు మంజూరు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలం గుండె మండల గ్రామంలోని శ్రీ సీతారామ స్వామి వారి ఆలయ పున:నిర్మాణంకు టీటీడీ శ్రీ వాణి ట్రస్ట్ నుండి నిధులు మంజూరు చేయబడ్డాయని ఆలయ కమిటీ చైర్మన్ అంకెనపల్లి ఓబుల్ రెడ్డి తెలిపారు. ఆలయ పునర్నిర్మాణానికి కోటి రూపాయలు ఖర్చు అవుతుండగా అందులో 25శాతం గ్రామస్తులు భరించాలని మిగిలిన 75శాతం నిధులను శ్రీవాణి ట్రస్ట్ నుండి అందిస్తుందని ఆయన తెలిపారు. ఆ నిబంధన మేరకు గ్రామస్తులు 25లక్షలు చెల్లిస్తామని ఈ చెల్లించిన తర్వాతనే శ్రీవాణి ట్రస్ట్ నుండి నిధులు మంజూరు మంజూరయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో శ్రీ సీతారామస్వామి ఆలయాన్ని పునర్ నిర్మాణానికి దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కోవూరు ఎమ్మెల్యే టీటీడీ బోర్డు మెంబర్ వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చొరవతో నిధులు మంజూరయ్యాయి అన్నారు. మంజూరైన నిధులతో ఆలయమును గొప్పగా తీర్చిదిద్దనట్లు తెలిపారు. ఆలయ నిర్మాణంలో నూతన కళా వైభవంతో జరిగేటట్లుగా చూస్తామన్నారు. భక్తులకు అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు ప్రాధాన్యతను ఇస్తామన్నారు.

## కాకాణి కుటుంబ సభ్యులను పరామర్శించిన

● పీఏసీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు డైకాస్ రోడ్డులోని కాకాణి గోవర్ధన్ రెడ్డి నివాసానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, రూరల్ ఇన్‌చార్జ్ ఆనం విజయకుమార్‌రెడ్డితో కలిసి వైసీపీ రాష్ట్ర పీఏసీ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి శనివారం కాకాణి గోవర్ధన్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కాకాణి గోవర్ధన్ రెడ్డి కుమార్తె కాకాణి పూజితతో సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడారు. గోవర్ధన్ రెడ్డి ఎలాంటి తప్పు చేయలేదని కూటమి ప్రభుత్వ కుట్రలో భాగంగానే కాకాని గోవర్ధన్‌రెడ్డిపై అక్రమ కేసు బనాయించారని న్యాయస్థానాల్లో కాకాని గోవర్ధన్ రెడ్డికి క్లీన్ చిట్ లభిస్తుందని ధైర్యంగా ఉండాలని ఆమెకు సూచించారు. ప్రభుత్వ అక్రమాలు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరినందుకే కూటమి ప్రభుత్వం కాకాని గోవర్ధన్‌రెడ్డిపై అక్రమ కేసు బనాయించిందని ఆరోపించారు. కాకాణి గోవర్ధన్ రెడ్డిపై పెట్టిన అక్రమ కేసును వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చట్టబద్ధంగా ఎదుర్కొంటుందని న్యాయస్థానాల్లో గోవర్ధన్ రెడ్డి క్లీన్ చిట్ లభిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. కాకాని గోవర్ధన్ రెడ్డిపై పెట్టిన అక్రమ కేసును వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తుందన్నారు.

## గృహ నిర్మాణాలను త్వరితగతినపూర్తి చేయాలి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలంలో ఎన్టీఆర్ హౌసింగ్ ద్వారా మంజూరైన ఇంటి నిర్మాణాలను త్వరితగతినపూర్తి చేయాలని ఎంపీడీవో కే.శ్రీనివాసరెడ్డి తెలిపారు. శనివారం ఆయన మండలంలోని గుండె మడగల గ్రామంలో జరుగుతున్న ఇంటి నిర్మాణాలను హౌసింగ్ సిబ్బందితో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన గృహ నిర్మాణ లబ్ధిదారులతో మాట్లాడుతూ.. వెంటనే నిర్మాణాలుపూర్తి చేయాలని తెలిపారు ప్రభుత్వం ఇస్తున్న సహాయాన్ని కూడా సద్వినియోగపర్చుకోవాలని తెలిపారు. అలాగే ఇంటి నిర్మాణాలు చేసుకున్న గృహ సముదాయాలకు పంచాయతీ నుండి శాశ్వత నీటి వసతి కల్పించాలని పంచాయతీ సిబ్బంది ఆదేశించారు. కావున గృహ నిర్మాణదారులు తమ సొంత ఇంటి కల నెరవేర్చేందుకు సత్వరమే నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ సిబ్బంది సందీప్ లబ్ధిదారులు ఉన్నారు.

## మా పొలాన్ని అన్యాయంగా ఆక్రమించుకుంటున్నారు



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** తమ పూర్వీకుల నుంచి తమ ఆధీనంలో ఉన్న పొలాన్ని అన్యాయంగా ఆక్రమించుకుంటున్నారని మండలంలోని ఊటుకూరు పంచాయతీ శంకర్ నగర్ కాలనీకి చెందిన బాధ్యతలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు వారు శనివారం విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఊటుకూరు పంచాయతీ పరిధిలోని చింతపండు వేరు పరిధిలోని సర్వే నెంబర్ 1243లో తమకు మూడు ఎకరాల భూమి తమ పూర్వీకుల నుంచి వస్తుందని తెలిపారు. అయితే మా పొలానికి పక్కనే ఉన్న ఒక కానిస్టేబుల్ తమ భూమిని కూడా ఆక్రమించుకోవాలని చూస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమకిదే జీవనాధారం అని దీనిని కూడా ఆక్రమించుకొని వారు చేపలగుంటలో చేసుకోవాలని చూస్తున్నారని వాపోయారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తాండ్ర శేషమ్మ, పురాకత్తి మౌనిక, పొట్లూరు వెంకటేశ్వర్లు, తాండ్ర రవణమ్మ, విమలమ్మ, శైలజ, సీనయ్య, నాగరాజు, చెంచయ్య, వెంకటరమణమ్మ, చిన్న రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ల పంపిణీ పరిశీలన



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలం గుండె మడగల గ్రామానికి చెందిన పించిందారులకు శనివారం ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందజేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఒకటవ తేదీ ఆదివారం కావడంతో 31వ తేదీ శనివారమే పింఛన్లు పంపిణీ చేసే విధంగా ఆదేశాలు ఇచ్చింది ఆదేశాల ప్రకారం శనివారం సచివాలయం సభ్యులతో కలిసి చేస్తున్న పింఛన్ల పంపిణీ ఎంపీడీవో కే.శ్రీనివాసరెడ్డి పరిశీలించారు పింఛన్లను అందరికీ అందజేయాలని శనివారం సాయంత్రం లోపు పూర్తి చేయాలన్నారు. అనివార్య కారణాలవల్ల ఎవరైనా తీసుకోకపోయినట్లయితే సోమవారం వారి ఇంటికి వెళ్లి అందజేయాలన్నారు కాబట్టి చూసి పింఛన్దారులు సంతోషాన్ని కలిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో బి.శ్రీనివాసులు రెడ్డి లబ్ధిదారులు ఉన్నారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం
॥ 01 జూన్ 2025 ॥
NELLORE నెల్లూరు



# ఈత సరదా.. తస్మాత్ జాగ్రత్త

- డ్యాముల్లు, చెరువులు, కాలువలతో పొంచి ఉన్న ప్రమాదం
- కబళిస్తున్ననీటిసుడులు.. గాల్లో కలుస్తున్న ప్రాణాలు
- మృతుల్లో అత్యధికశాతం విద్యార్థులే..
- విషాదంలో కుటుంబాలు..
- కడుపుకోతతో తల్లడిల్లుతున్న తల్లిదండ్రులు

**నెల్లూరు/వేదాయపాళెం, మేజర్‌న్యూస్ :** ప్రస్తుత సీజన్లో ఈత సరదా పచ్చటి కుటుంబాల్లో విషాదాన్ని నింపుతుంది. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ప్రమాదఘంటికలుగా మారిన రిజర్వాయర్లు, చెరువులు, కాలువలు, నీటిమడుగులు నుంచి పొంచి ఉన్న ప్రమాదాన్ని గుర్తించని యువత. విద్యార్థులు ఆకాల మరణాలతో ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. ఫలితంగా అటు తల్లిదండ్రులు, ఇటు కుటుంబ సభ్యులకు తీరని శోకం మిగులుస్తున్న విషాదకర సంఘటనలు ఈ మధ్యకాలంలో అనేకం ఉన్నాయి. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పిల్లల విషయంలో ముఖ్యంగా తల్లిదండ్రులు అప్రమత్తంగా వ్యవహరించాలని విశ్లేషకులు చెబుతున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచే మొదలైన వేసవి కాలం ప్రారంభ దశలోనే కళాశాల ఇంటర్, డిగ్రీ, అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్థాయిలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలు ముగియడంతో సెలవులు ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో పట్టణ, గ్రామీణ ప్రాంతాల పిల్లల దృష్టంతా ఈత సరదాపైనే ఉండటంతో తమ ప్రాంతాల సమీపంలో ఉన్న రిజర్వాయర్లు, చెరువులు, దిగుడు బావులు, కాలువలు, మడుగులలో సరదాగా కొట్టే ఈత ప్రాణాలతో చెలగాటంగా మారుతుండటంతో నిత్యం ఏదో ఒక ప్రదేశంలో అపశృతికి దారితీస్తున్న పర్యావసానాల ఫలితంగా కుటుంబంలో విషాదం అలముకునేందుకు ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ కారణమవుతుంటడం గమనార్హం. కబళిస్తున్న నీటిసుడులలో చిక్కుకొని ఊపిరాడక పోవడంతో ప్రాణాలు గాల్లో కలుస్తూ మృత్యువాత పడుతున్న వారిలో మేకలు, పశువులు, గొర్రెల కాపరులు, యువత తోపాటు అత్యధికశాతం విద్యార్థులు ఉండటం గమనార్హం. రిజర్వాయర్లు, చెరువులు, దిగుడుబావులు, కాలువలు, నీటిమడుగులలో అరాకొర శిక్షణతో (వచ్చీరాని ఈత) సరదాగా ఈతకొట్టేందుకు ఉత్సాహంగా వెళతున్న విద్యార్థులు ఒడ్డున చేతులు పట్టుకొని, నీటి లోతును అంచనా వేయకుండా ఈత కొడుతున్న నేపథ్యాల్లో నీటి ప్రమాదం రూపంలో ఉసురు కోల్పోతున్న విషాదకర సంఘటనలు తల్లిదండ్రులకు తీవ్ర కడుపుకోతను మిగిలిస్తున్నాయి. జిల్లాల్లో వ్యవసాయ పనులు, ఇతరత్రా సందర్భాల్లో ఈత సరదా ప్రమాదాలతో మృత్యువాత పడుతున్న సంఘటనలు సోమశిల, కండలేరు రిజర్వాయర్లతోపాటు ఆయా జలాశయాలకు అనుసంధానం చేయబడిన నార్త్ఫీడర్(ఎన్ఎఫ్సీ), సౌతఫీడర్ (ఎస్ఎఫ్సీ) కెనాల్స్, హైలెవెల్, లోలెవెల్ స్లూయిజ్లు, సత్యసాయిగంగ, కనుపూరు, పూండి కెనాల్స్, సంగం, నెల్లూరు బ్యారేజీలు, చెరువులు, నెలబావులు, కుంటలు, అటవీ రిజర్వుప్రాంతాల్లోని జలాశయాలు, గుండాలు ప్రమాద ఘంటికలుగా మారి కుటుంబాల్లో విషాదాన్ని తల్లిదండ్రులకు తీవ్ర గుండెకోత, గర్భశోకాలను మిఎగిలిస్తున్నాయి. సరదా ఈత ప్రమాదాల వల్ల దుర్మరణాలతో కూడిన దురదృష్టకర సంఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు జాగ్రత్త చర్యగా గతంలో పోలీసుశాఖ కాలువలు, వాగులు. చెరువులు, ఆనకట్టల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసేది. ప్రతి ఏటా మార్చి, ఏప్రిల్, మే మాసాల్లో ఈత సరదా వల్ల ఏ క్షణాన ఎలాంటి దుర్వార్త వినాల్సి వస్తుందోనన్న భయాందోళనకు గురికావడం అటు తల్లిదండ్రులు, ఇటు కుటుంబ సభ్యులు, ఉపాద్యాయుల వంతవుతుంది.

## ఈతవల్ల ఎదురయ్యే అనర్థాలను గుర్తించాలి

**తెలుగుగంగ పర్యవేక్షక ఇంజనీరు రాధాకృష్ణారెడ్డి**

ఈత సరదా వల్ల ఎదురయ్యే అనర్థాల తోపాటు వాటి పర్యావసానాలను ప్రజల తోపాటు ముఖ్యంగా తల్లిదండ్రులు, ఉపాద్యాయులు, ఇతర కుటుంబ సభ్యులు గుర్తించాలి. క్షేత్రస్థాయిలో అధికారులు సమగ్ర అవగాహన కల్పించాలి. ఈత నేర్చుకోవాలన్న ఆలోచన మంచిదే అయినప్పటికీ అందుకు అనువైన వసతులు, సౌకర్యాలు ఉన్న ప్రదేశాలను ఎంచుకోవాలి. కండలేరు రిజర్వాయర్ తోపాటు పరిసర ప్రాంతాల్లోని కాలువల వద్ద పటిష్ట పర్యవేక్షణ చర్యల నిమిత్తం అధికారులను అప్రమత్తం చేయడం జరిగింది.

## ఈత సరదా కోసం ప్రాణాలను కోల్పోవద్దు..

**సోమశిల పర్యవేక్షక ఇంజనీరు బీవీ రమణారెడ్డి**

తాత్కాలికమైన ఈత సరదా కోసం అకాల ప్రమాదాలతో మృత్యువాతపడుతూ నిండు నూరేళ్ల జీవితాన్ని కోల్పోవద్దని, కోటి ఆశలతో జన్మనిచ్చిన తల్లిదండ్రులకు కడుపుకోత మిగల్చవద్దని సోమశిల పర్యవేక్షక ఇంజనీరు బీవీ రమణారెడ్డి సూచించారు. సోమశిల రిజర్వాయర్‌తోపాటు బ్యాక్వాటర్, నార్తుడర్(ఎన్ఎఫ్ సీ), సౌతఫీడర్ (ఎస్ఎఫ్సీ) కెనాల్స్, కావలి కెనాల్స్ వద్ద ప్రత్యేక పర్యవేక్షణతో నిఘా ఉంచామన్నారు.

# యుద్ధ ప్రాతిపదికన డ్రైన్ కాలువల పూడికతీత పనులు : కమిషనర్

**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** వర్షపు నీరు ముంపు ప్రాంతాలను ముంచేయకుండా, వరద నీరు సాఫీగా పారేందుకు వీలుగా నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో డ్రైన్ కాలువల పూడికతీత, సిల్ట్ ఎత్తివేత పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టామని కమిషనర్ వైఓ నందన్ తెలియజేశారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 4 డివిజన్లో రాంనగర్ ప్రాంతము, 40వ డివిజన్‌లో వాకర్స్ రోడ్డు ప్రాంతంలో కమిషనర్ శనివారం పర్యటించారు. డివిజన్ల పరిధిలో జరుగుతున్న డ్రైను కాలువల పూడికతీతపనులను కమిషనర్ పర్యవేక్షించి క్రమంతప్పకుండా అన్ని డివిజన్లలో చర్యలను చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం ప్రాంగణంలోని అన్న క్యాంటీన్లో కమిషనర్ సందర్శించి ప్రజలకు అందుతున్న ఆహార నాణ్యతను రుచిని స్వయంగా తిని పరిశీలించారు. అన్న క్యాంటీన్ ప్రాంగణాన్ని అత్యంత పరిశుభ్రంగా ఉంచి ప్రజలకు మెరుగైన సౌకర్యాలను అందించాలని కమిషనర్ నిర్వాహకులకు సూచించారు.




## డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు జగత్‌కుమార్‌కు ఆత్మీయ వీడ్కోలు



**నెల్లూరు/వేదాయపాళెం, మేజర్‌న్యూస్ :** తెలుగుగంగ సర్కిల్ ఆధీనంలోని ఎస్ఎస్ ఎల్సీ, ఎస్సీ సబ్డివిజన్-01 డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు హెూదాలో పనిచేస్తూ శనివారం ఉద్యోగ విరమణ చేసిన చింతల జగత్ కుమార్ స్థానిక కొత్తూరు తెలుగుగంగ క్యాంపు కాలనీలో ఉన్న కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ఆత్మీయ అభినందన సభ కార్యక్రమం ద్వారా సహచర ఇంజనీర్లు పరిపాలన విభాగాలకు చెందిన సిబ్బంది ఆత్మీయ సన్మాన. సత్కారాలతో వీడ్కోలు పలికారు. అందులో భాగంగానే డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు చింతల జగత్‌కుమార్ సతీసమేతంగా సన్మానించిన ఉద్యోగులు ఆయనపై తమకున్న గౌరవాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఎల్సీ, ఎస్సీ, డివిజన్-01 ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు జి.రామచంద్రమూర్తితో కలిసి ముఖ్యఅతిధిగా పాల్గొన్న తెలుగుగంగ పర్యవేక్షక ఇంజనీరు నర్లరాధాకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వశాఖల్లో పనిచేసే ఉద్యోగులకు పదవీ విరమణ తప్పనిసరి కావడం సర్వసాధారణమేనన్నారు. అయితే సర్వీసులో ఉన్నప్పుడు సాధించిన పురోగభివృద్ధి తాలూకు జ్ఞాపకాలు రిటైర్డ్ అయిన తర్వాత శేష జీవితంలో తీపి అనుభవాలుగా మానసిక ప్రశాతంతతను పొందేందుకు ఎంతగానో దోహదపడుతాయన్నారు. 1985, ఏప్రిల్ 23న సాధారణ (అవుట్ సోర్సింగ్) వర్క్ ఇన్స్‌ఫెక్టర్‌గా ఉద్యోగ ప్రవేశం చేసిన చింతల జగత్‌కుమార్ కృషి, పట్టుదల, అంకితభావంతో కూడిన విధినిర్వాహణతో తోటి ఉద్యోగులకు మార్గదర్శకంగా నిలవడంతోపాటు తాను కూడా అంచెలంచెలుగా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు స్థాయికి ఎదిగారన్నారు. అనంతరం ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు జి.రామచంద్రమూర్తి మాట్లాడుతూ.. జగత్‌కుమార్ నిబద్దత కలిగిన అధికారిగా అందరి మన్ననలు పొందారని, ప్రభుత్వ ఆదేశిత లక్ష్యాలు, ఉన్నతాధికారుల మార్గర్శకాలను శిరోధార్యంగా భావిస్తూ శాఖా పరమైన అభివృద్ధిని ప్రగతిపథంలో ముందుకు తీసుకెళ్లడంలో చేసిన కృషి మిగిలిన ఉద్యోగులకు ఆదర్శనీయమన్నారు. పునరావాస కేంద్రాల నిర్మాణాలతోపాటు అభివృద్ధిని పురోగాభివృద్ధిబాట పట్టించ డంలో సఫలీకృతులయ్యారన్నారు. ఆయన శేషజీవితం మానసిక ప్రశాంతతల మధ్య సంపూర్ణ ఆయురారోగ్యాలతో హాయిగా సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డీఈఈ కుటుంబ సభ్యులు రూపస్‌కుమార్, శ్రావణి, రక్షిత్ కుమార్, ఎస్ఎస్ఎల్సీ ఎస్సీ డివిజన్-1 సూపరిండెంటెంట్ పి.శ్రీనివాసులురెడ్డి, సీనియర్ అసిస్టెంట్ రాజశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా సీతారామ కళ్యాణ మహెూత్సవం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు పంచాయతీ పరిధిలోని బొమ్మరాజు చెరువు గ్రామంలో సీతారాముల తిరునాళ్ల మహెూత్సవంలో భాగంగా శనివారం సీతారాముల కళ్యాణమహెూత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ చల్లా భాగ్య లక్ష్మి దంపతులు ఉభయ దాతలుగా స్వామి వారి కార్యక్రమాలు నిర్వహించారు. ఉభయ దాతలు స్వామి వారి పూజ సామాగ్రిని మంగళ వాయిద్యాలు భాజా భజంత్రీల మధ్య ఆలయానికి చేర్చారు. ఆ సామగ్రితో స్వామివారికి అభిషేకములు ప్రత్యేక పూజా కార్యక్రమంలు జరిపించారు. అర్చకులు పసుపులేటి శివశంకర్ శర్మశాస్త్ర విధిన కళ్యాణ తంతును నిర్వహించారు. కళ్యాణ ఘట్టంలో అతి ముఖ్యమైన గుణజీర ధారణ కార్యక్రమాన్ని ఘనంగా జరిపించారు. మంగళసూత్ర ధారణ తలంబ్రాల ఘట్టం భక్తులను విశేషంగా ఆకర్షించింది. భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేసే స్వామివారి దర్శన భాగ్యాన్ని కలిగించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు చల్లా మాల్యాద్రి యాదవ్, తెలదాల శ్రీనివాసులు, తెలదాల భాస్కర్, నీలం మాల్యాద్రి, చల్లా శ్రీనివాసులు, చల్లా యానాదయ్యా, గ్రామ పెద్దలు భక్తులు తదితరులు ఉన్నారు.

## మలేరియాను అరికట్టాలి : డీఎం అండ్ హెచ్ఓ



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** మలేరియా వ్యాధి ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి వి.సుజాత తెలిపారు. శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో మలేరియా మాసోత్సవాల సందర్భంగా నెల రోజులపాటు నిర్వహించే వాల్ పోస్టర్లు, బ్యానర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మాసోత్సవాలు 31వ తేదీ నుండి జూన్ 30వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. కీటకజనిత వ్యాధుల పట్ల జిల్లాలోని వివిధ పట్టణ ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పరిధిలో మలేరియా జ్వరాలు రాకుండా జాగ్రత్త వహించాలన్నారు. జూన్ నెలలో మలేరియా నివారణ చర్యలు చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా మలేరియా అధికారిణి ఇ.హుసేనమ్మ మాట్లాడుతూ మలేరియా అంతం మనతోనే జరగాలని మరలా వనరులు చేకూర్చు,మరలా కొత్తగా ఆలోచించు, మరలా ఉత్తేజం పొందు అనే నినాదాలతో, మన అందరిలో మార్పుతో మలేరియా అంతం సాధ్యం చేయాలని తెలియజేశారు. ఈ సమావేశంలో ఎన్ఆర్‌హెచ్ఎంపిఓ డాక్టర్ రమేష్, ప్రోగ్రామ్ ఆఫీసర్లు మలేరియా సిబ్బంది పాల్గొన్నారు.

# వైకాపా పరిపాలనలో దోపిడీ.. అరాచకాలు : ఎమ్మెల్యే సోమిరెడ్డి



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** గత వైకాపా ప్రభుత్వ పరిపాలనలో దోపిడీ అరాచకాలు జరిగినట్లు సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విమర్శించారు. శనివారం ఆయన పిడతా పోలూరు గ్రామ పంచాయతీలో పింఛన్లు పంపిణీ కార్యక్రమానికి హాజరైనారు. పార్టీ అధ్యక్షులు నీలం మల్లికార్జున యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికార పార్టీ నాయకులు దండు శ్రీనివాసులతోపాటు నాయకులు సురేష్ రెడ్డి, కొండారెడ్డి, రామసుబ్బారెడ్డి, కరిముల్లా, పెంచలయ్య, మురళి గ్రామస్తులు సంయుక్తంగా ఎమ్మెల్యేకు గజమాలతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. వృద్ధిరేటులో జాతీయ స్థాయిలో ఏపీకి రెండవ స్థానం ఉందన్నారు. జూన్‌లో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఆగస్టులో మహిళలకు ఉచిత ప్రయాణం పథకం అమలు చేస్తామన్నారు.ఒక్కో హామీని అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికి ఉందని ఎమ్మెల్యే సోమిరెడ్డి వ్యాఖ్యానించారు. సర్వేపల్లిలో రూ.121 కోట్లతో 685 అభివృద్ధి పనులు జరిగినట్లు వెల్లడించారు. సర్వేపల్లిలో 38497 మంది ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. జూన్ 12 నుంచి వితంతువులకు మరో 2 వేలు కొత్త పింఛన్లు వస్తాయన్నారు. ప్రతి నెలా ఒక్క సర్వేపల్లిలోనే రూ.16.64 కోట్లు పింఛన్ల రూపంలో పంపిణీ జరుగుతుందని ఎమ్మెల్యే తెలియజేశారు. జిల్లాలో 3 లక్షల 2 వేల 608 మందికి ప్రతి నెలా 131.51 కోట్లు పింఛన్ రూపంలో అందిస్తున్నట్లు పేర్కొన్నారు. పింఛన్ రూ.4 వేలలో రూ.2830 పెంచిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉందన్నారు. సామాజిక పింఛన్ పథకం సృష్టికర్త నందమూరి తారక రామారావు అని సోమిరెడ్డి ప్రశంసించారు. టీడీపీ కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటూ ముందుకు సాగుతుందన్నారు. అన్నదాత సుఖీభవ పథకంలో భాగంగా ప్రతి రైతుకు కేంద్ర నిధులు(రూ.6 వేలు)తో కలిపి రూ.20 వేలు అందిస్తున్నామన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా చదువుకునే ప్రతి బిడ్డ రూ.15 వేలు ఇవ్వబోతున్నామని ఎమ్మెల్యే సోమిరెడ్డి పేర్కొన్నారు. ఆగస్టు 15న మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకం అమలుకానుందన్నారు. వైసీపీ పాలనలో జగన్ రెడ్డి వ్యవసాయ, ఇరిగేషన్, రోడ్లు భవనాలు శాఖలను మూసేసి బటన్ నొక్కుడు పేరుతో హడావుడి చేశారని ఎమ్మెల్యే సోమిరెడ్డి విమర్శించారు. టీడీపీ కూటమి ప్రభుత్వం వచ్చాక సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం గాడిన పడుతుందని ఆయన పేర్కొన్నారు. తమిళనాడు తర్వాత ఏపీ జాతీయ స్థాయిలో అత్యధిక వృద్ధి రేటు సాధించడం చంద్రబాబు నాయుడు అనుభవంతోనే సాధ్యమైందన్నారు. నరేంద్ర మోదీ, పవన్ కళ్యాణ్ కళ్యాణ్ సహకారంతో రాష్ట్రం అద్భుత ఫలితాలతో ముందుకు సాగుతుందన్నారు. వైసీపీ పాలనలో సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలు నరకం చూసినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. టీడీపీ కూటమి ఏడాది పాలనలో సర్వేపల్లి నియోజకవర్గంలో రూ.121 కోట్ల నిధులతో 685 పనులు చేపట్టినట్లు తెలియజేశారు. ఇదిలా ఉండగా ముసునూరు పాలెం గ్రామ సచివాలయం వద్ద పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షుడు ఈపూరు ముని రెడ్డి, సాగునీటి సంఘం అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి, ముసునూరు శ్రీనివాసులు రెడ్డి, పార్టీ నాయకులు విష్ణువర్ధన్ రావు శర్మ, కొత్తపల్లి రమేష్, పెడకాల కాంతారావు, తిన్నెలపూడి సిద్దు, దీనయ్య, ప్రభుత్వ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు సిటీ ప్రజల రుణం తీర్చుకునేలా సుపరిపాలన



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు సిటీ నియోజకవర్గంలోని రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి క్యాంప్ కార్యాలయంలో శనివారం జనజాతరను తలపించింది. నెల్లూరులోని మంత్రి నారాయణ కాంపు కార్యాలయం పూర్తిగా పసుపు మయమైంది. పలు సమస్యలపై మంత్రి ద్వారా సహాయం పొందేందుకు వచ్చిన వారితో కార్యాలయం నిండిపోయింది. ఈ క్రమంలో మంత్రి నారాయణ, ఆయన సతీమణి రమాదేవి దంపతుల చేతుల మీదుగా పలువురికి సహాయ సహకారాలు అందజేశారు. ప్రధానంగా 27 మంది పేద రోగులకు 30,87,185 రూపాయల సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. అలాగే మంత్రి నారాయణను పలు సమస్యలపై సహాయం కోరిన 141 మందికి.. మంత్రి కుటుంబ సభ్యులు అందజేస్తున్న కార్యకర్తల సహాయనిధి నుంచి ఒక్కొక్కరికీ 25వేల రూపాయల చెక్కులను మంత్రి సతీమణి పొంగూరు రమాదేవి పంపిణీ చేశారు. అలాగే 30 మంది పేదలకు తోపుడు బండ్లు, 10 మందికి ఇస్త్రీ బండ్లు, నలుగురు వికలాంగులకు బ్యాటరీ ట్రై సైకిల్స్ మంత్రి నారాయణ, రమాదేవి దంపతులు లబ్ధిదారులను పేరుపేరునా పలకరిస్తూ అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ.. అత్యధిక మెజార్టీతో తనను గెలిపించిన నెల్లూరు సిటీ ప్రజలను అన్ని విధాల ఆదుకునేందుకు తాను ఎప్పుడు ముందుంటానని తెలియజేశారు.ఈ క్రమంలో కార్యకర్తలకు తనవంతుగా చేయూతను అందిస్తున్నట్లు చెప్పారు. కడపలో జరిగిన మహానాడును విజయవంతమైన అందుకు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈసారి 43 ఏళ్ళలో ఎన్నడూ రానంత స్పందన వచ్చిందన్నారు. దీంతో కడప మహానాడు చరిత్రలో నిలిచిపోతుందని తెలియజేశారు. తనపై నమ్మకంతో నెల్లూరు సిటీ వాసులు ఎవరూ ఊహించని మెజారిటీ ఇచ్చారని, వారి రుణం తీర్చుకునేలా పరిపాలన సాగిస్తానని నారాయణ తెలిపారు. ఎమ్మెల్యే కాకపోయినా 2014 లో మంత్రిగా రూ.5250 కోట్లతో నెల్లూరును అభివృద్ధి చేశానని, కానీ 2024లో ఎమ్మెల్యేగా ప్రజల ఆశీస్సులతో గెలిచిన తర్వాత నా బాధ్యత మరింత పెరిగిందన్నారు. అయితే పరిపాలన తెలియని గత సీఎం ఆర్థిక వ్యవస్థ ను చిన్నాభిన్నం చేసేసారని ఎద్దేవా చేశారు. 3 వేల కోట్ల మున్సిపల్ నిధులను గత పాలకులు దారి మళ్లించారని, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి వెళ్లారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేసరికి ఖజానా ఖాళీ అయినా అభివృద్ధిని ప్రజల ఆకాంక్ష మేరకు కొనసాగిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అపార అనుభవంతో ఆర్థిక పరిస్థితి గాడిన పడుతోందన్నారు. అన్ని హామీలు నెరవేరుస్తామని భరోసా ఇచ్చారు. తనను గెలిపించిన నెల్లూరు ప్రజల రుణం తీర్చుకునేలా బాధ్యతగా తన పరిపాలన సాగిస్తున్నానని చెప్పారు. ఇందులో భాగంగా నెల్లూరు వీఆర్ హై స్కూల్ ను 15 కోట్లతో ఆధునికరిస్తున్నామన్నారు. రెండువేల మంది పేదపిల్లలకు కార్పొరేట్ స్థాయి విద్య అందించబోతున్నట్లు చెప్పారు. అదేవిధంగా నగరంలోని 54 ప్రభుత్వ స్కూల్స్ ని వీఆర్ హై స్కూల్ తరహాలో తీర్చి దిద్దుతామన్నారు. నాణ్యమైన విద్యతో మున్సిపల్ స్కూల్స్ స్ట్రెంత్ 5 వేల నుంచి 10 వేలకు పెంచుతామని తెలియజేశారు. తన కూతుర్లని వీఆర్ హైస్కూల్ అభివృద్ధిలో భాగస్వామ్యులను చేశానని, షరిణికి మౌలికసదుపాయాల కల్పన బాధ్యతలు అప్పగించానన్నారు. భారత దేశంలోనే వీఆర్ సినీ రోల్ మోడల్ గా చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. వీఆర్సీని నెల్లూరుకు తలమానికం చేస్తామన్నారు. ఈ ఏడాదిలోనే విఆర్ హై స్కూల్ పునః ప్రారంభం కాబోతోందన్నారు. పేద కార్యకర్తల పిల్లలకీ వీఆర్ సీలో అవకాశం కల్పిస్తున్నట్లు పిలుపునిచ్చారు. సీఎం సహకారంతో 850 కోట్లు అభివృద్ధి నిధులు మంజూరు చేయించామన్నారు. ప్రతీ ఇంటికీ మంచినీటి కుళాయి కనెక్షన్ ఇస్తామని తెలిపారు. మాట ప్రకారం భగత్ సింగ్ కాలనీ వాసుల చిరకాల వాంచ తీర్చా నెరవేర్చామన్నారు. త్వరలో 1400 మందికి పక్కా పట్టాలు ఇవ్వబోతున్నామని వెల్లడించారు. పట్టాల విషయంలో గత పాలకులు మోసం చేస్తే తాను న్యాయం చేశానని తెలిపారు. వైఎస్సార్సీపీ మూసేసిన అన్నాకాంటీన్ , ఏసీ బస్సు షెల్డర్లు తిరిగి ప్రారంభించామన్నారు. సిటీ లోని 46 పార్కులకు అన్నిహంగులు కల్పిస్తామని చెప్పారు. వాటర్ స్పోర్ట్స్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. త్వరలో 22 ఎకరాల్లో మోడల్ మార్కెట్ ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. అలాగే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తిచేసి నెల్లూరును దోమలు లేని నగరం చేస్తామని భరోసా ఇచ్చారు. వీఆర్ హై స్కూల్ ఆధునీకరణ, భగత్ సింగ్ కాలనీ వాసుల పట్టాల పంపిణీ నాకు సంతోషాన్ని ఇస్తున్నాయన్నారు. అనంతరం మంత్రి సతీమణి పొంగూరు రమాదేవి మాట్లాడుతూ.. నెల్లూరు సిటీ ప్రజలను అన్ని విధాల ఆదుకునేందుకు తాము ఎప్పుడు ముందుంటామన్నారు. 2014లో ఏ హామీ ఇవ్వకుండానే నారాయణ సార్ అభివృద్ధి చేసి చూపించారన్నారు. ఇప్పుడు సిటీ నుంచి అత్యధిక మెజార్టీతో ప్రజలు గెలిపించారని, భారీ మెజార్టీ కి కృషి చేసిన ప్రతి కుటుంబానికి తమ కుటుంబం అండగా ఉంటుందన్నారు. ఎన్నికల్లో మీకు ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నారాయణ సార్ నెరవేరుస్తున్నారని తెలిపారు. చెప్పాడంటే చేస్తాడంటే అనేందుకు నిలువెత్తు నిదర్శనం నారాయణ సార్ అని రమాదేవి కొనియాడారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని తల్లిదండ్రులు తన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని ఎంఈఓ 2 తోట శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆయన శనివారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పుస్తకాల స్టాక్ పాయింట్ ను తనిఖీ చేశారు. సందర్భంగా ఆయన శుక్రవారం స్టాక్ పాయింట్ కి చేరిన స్మాల్, మీడియం, లార్జ్ బ్యాగుల క్వాలిటీ, క్వాంటిటీని పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభించినటికీ విద్యార్థులకు విద్యామిత్ర సామాగ్రిని పంపిణీ చేయడం జరుగుతుం దన్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందన్నారు. విద్యార్థులకు విద్యలోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. తల్లిదండ్రుల తమ బిడ్డలను పాఠశాలలు జరిపించి విద్యార్థులు నమోదు శాతాన్ని పెంచాలన్నారు. ఈయన వెంట సిఆర్ఎంటిలు ఇనాయతుల్లా, మౌలాద్రి ఉన్నారు.

## ఆర్టీసీలో పదవీ విరమణ ఉద్యోగులకు సన్మానం



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక ఆర్టీసీ డిపోలో ఎన్ఎంయు సభ్యులుగా ఉండి కండక్టర్లుగా పనిచేస్తూ శనివారం పదవి విరమణ చేసిన పివి. శేషగిరిరావు, సిహెచ్ హరి ప్రసాద్, షేక్ అహ్మద్ భాషాలను డిపోలో ఆ సంఘ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డిపో ఎన్ఎన్యుఏ మాజీ కార్యదర్శి సయ్యద్ మౌలాలి, డిపో గౌరవాధ్యక్షులు షేక్ రియాజ్, పాల్గొని మాట్లాడుతూ కండక్టర్లుగా విశిష్ట సేవలందించి అధికారుల మన్ననలు పొందడంతో పాటు ప్రశంసా పత్రాలు, అవార్డుల పొందడం సంతోష కరమన్నారు. ఎంతోమంది ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలన్నారు. అనంతరం పదవీ విరమణ ఉద్యోగులను శాలువాలు, పూల మాలలతో సన్మానించి సత్కరించారు. ఎన్ఎంయు నాయకులు రమణ రాజు, నాగరాజు, వెంకటేశ్వర్లు, సలాం, ఎం.వెంకటేశ్వర్లు, వివిధ సంఘాల నాయకులు, డిపో ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఈ కేవైసి తప్పనిసరిగా చేయించుకోవాలి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలో అన్నదాత సుఖీభవ పథకానికి అర్హతసాధించే రైతులు వారి పరిధిలోని రైతు సేవ కేంద్రాల్లో ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని ఇంచార్జ్ ఏడిఏ పి.చెన్నారెడ్డి శనివారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్నదాత సుఖీభవ పథకానికి మండలం నుంచి రైతుల జాబితాను విఏఏ, లాగిన్ నుండి మండలవ్యవసాయ అధికారి లాగిన్ ద్వారా ఉన్నతాధికారులకు పంపించడం జరిగిందన్నారు. ఆర్టీజిఎస్ వారు తిరిగి పథకానికి అర్హత సాధించిన జాబితాను రైతు సేవా కేంద్రాలకు పంపడం జరుగుతుంది అన్నారు. ఆ జాబితాలో పేర్లు వచ్చినవారు విఏఏ లనుసంప్రదించి పీకేవైసీ చేయించుకోవాలన్నారు. ఈ కేవైసీ అయితేనే నగదు జమ అవుతుందన్నారు. ఉదయగిరి మండలం నుంచి 9,485, సీతారాంపురం 6,344, వరికుంటపాడు 11,428, దుత్తలూరు 10,059, మర్రిపాడు 11,428 మంది పేర్లతో జాబితాలను అధికారులకు పంపామన్నారు.

## ఉరి వేసుకుని యువతి ఆత్మహత్య



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** తల్లి మందలించడంతో మనస్తాపానికి గురై ఉరి వేసుకుని యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన పట్టణంలోని ఇందిరానగర్ కాలనీలో శనివారం చోటుచేసుకొంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకుకాలనీకి చెందిన గాలేటి రమణయ్య, రత్నమ్మల కుమార్తె నవ్వ(17). ఫ్రైడైస్ కోసం బంధ వుల ఇంటి వద్ద ఉన్న తన తల్లిని రూ.50లు నగదు అడిగింది. తల్లి తన దగ్గర డబ్బులులేవని, ప్రతిరోజు డబ్బులు ఎక్కడ నుంచి వస్తాయని మందలించి రూ.20లు ఇచ్చింది. దీంతో ఆ యువతి మనస్తాపానికి గురై నేరుగా ఇంటి కెళ్లి గడియ పెట్టుకుని ఫ్యాన్కు చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. కొంత సేపు తరువాత ఇంటికొచ్చిన తల్లి తలుపు ఎంత కొట్టినా తీయకపోవడంతో చుట్టుపక్కల వారి సహాయంతో గడియ తీసి చూసేసరికి ఉరి వేసుకుని నవ్య ఫ్యాన్కు వేలాడుతూ కనిపించింది. వెంటనే కిందకు దింపి చికిత్స నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు అక్కడ వైద్యులు పరీక్షించి అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. కుమార్తె మృతితో తల్లిదండ్రులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపించడంతో కాలనీలో విషాదచాయలు అలుముకున్నాయి. సమాచారం తెలుసుకున్న ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి మృతిరాలి ఇంటిని పరిశీలించడంతో వైద్యశాలకు చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు.